

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 354 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 30 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## నా కష్టం నాకోసం కాదు

# నన్ను నమ్మిన జనం కోసం



- అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు
- టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదన్న చంద్రబాబు
- తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే
- పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ
- 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపు
- వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేసాం
- శభాష్ కడప, శభాష్ దేవుని గడప
- ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే తెలుగుదేశం పార్టీ పుట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. రాయలసీమ గర్జన రాష్ట్రమంతా మార్మోగాలని కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభలో సీఎం స్పష్టం చేశారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, రాష్ట్రంలో అన్ని దారులూ కడప వైపే దారి తీయటంతో నగరం దిగ్బంధమైందని చెప్పారు. దేవుని గడపలో జరిగిన తొలి మహానాడు రెస్పాన్స్ అదిరి సూపర్ హిట్ అయిందని తెలిపారు. మంచి చేస్తే శాశ్వతంగా అండగా ఉంటామని కడప ప్రజలు చాటారన్నారు. ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాల్లో 7 గెలిచి సత్తా చాటిన మనం 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

**ఇక వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతే:** పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైనాట్‌లు, గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేయటమే మన విధానమన్నారు. క్లైమోర్ మైన్స్‌కే భయపడని నేను, సమస్యలకు భయపడతానా అని తెలిపారు. నా కష్టం నా కోసం కాదని, నన్ను నమ్ముకున్న జనం కోసమని చంద్రబాబు స్పష్టం చేశారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మార్చేందుకు ఇటుక ఇటుక పేర్చుతూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కలసి కట్టుగా ఉంటే వైఎస్సార్సీపీకి ఇక అడ్రెస్ ఉండదని వ్యాఖ్యానించారు.

- మిగతా 2 లో

## తప్పు చేసినవారిని

# శిక్షించే పని రెడ్ బుక్‌దే



మాస్ జాతర మహానాడు అదిరిపోయిందని, కడప గడ్డపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతోందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. తెలుగుదేశం జెండా పీకేస్తామన్న వాళ్లు వారి పార్టీ కార్యాలయానికి టులెట్ బోర్డు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తామన్న వాళ్ల అడ్రెస్ లేకుండా పోయారని విమర్శించారు. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో సరికొత్త చరిత్ర సృష్టించామన్నారు. నేలపై ఉండి ప్రజలకు సేవ చేయనందుకే 151 సీట్లు - మిగతా 2 లో

- సీబీఎన్ ప్రజలందరి ధైర్యం
- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేత
- దేశంలో ఏ పార్టీ ఇవ్వని గౌరవం కార్యకర్తలకు టీడీపీ ఇస్తుందన్న లోకేశ్
- కోటి మంది సభ్యులే పసుపు జెండా పవర్
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.140 కోట్లు ఖర్చు పెట్టామని వెల్లడి
- తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్



2లో

### మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది

- దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు
- పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా
- బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు
- అనేక ఉగ్ర, సైనిక స్థావరాలు ధ్వంసం

## రేషన్ డీలర్లూ..

# నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత
- విజయవాడలో ట్రయల్ రన్, సేవా శిబిరాన్ని పరిశీలించిన మంత్రి మనోహర్



రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను

- మిగతా 2 లో

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదన్న ప్రధాని
- బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదు
- 'వికసిత్ భారత్', అభివృద్ధి చెందిన, సంపన్న భారత్‌ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్?లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా

- మిగతా 2 లో

## నన్ను, కేసీఆర్‌ను

# విడదీసే కుట్ర



- కవిత సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కవిత సంచలన వ్యాఖ్యలు
- తన తండ్రిని, తనను విడదీయాలనే కుట్ర జరుగుతుందని ఆరోపణ
- బీజేపీకి బీఆర్ఎస్‌ను గంపగుత్తుగా ఇచ్చేందుకు ప్లాన్ జరుగుతుందంటూ వ్యాఖ్యలు
- తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం
- కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశా

బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కేసీఆర్ కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్?బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. మిగతా 2 లో



2లో

### జూరాలకు భారీ ఇన్ ఫ్లో.. 10 గేట్లు ఓపెన్ !

జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద ఎగువ నుంచి 80వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు 82,000 క్యూసెక్కుల నీటిని విడుదల

## "స్థానిక" సమరానికి

# సిద్ధం కావాలి!

- సూచనప్రాయంగా వెల్లడించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికలను జూలై. ఆగస్టు నెలలలో పూర్తి చేద్దాము
- అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు
- ఎన్నికలకు వెళితే స్థానిక సంస్థల ఎన్నికల అన్నింటిలో ఘనవిజయం సాధించే అవకాశాలు ఉంటాయి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు



స్థానిక సంస్థల ఎన్నికలను జూలై.. ఆగస్టు నెలలలో పూర్తి చేద్దాము అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో వెల్లడించినట్లు సమాచారం.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ ని మంజూరు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు జి మధుసూదన్

- మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు.ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు.ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## జూన్ నుంచి "స్థానిక" సమరానికి సిద్ధం కావాలి!

రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఈర్లపల్లి శంకర్ తదితరులు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ట్రిబుల్ ఐటీ ఏర్పాటు వల్ల పాలమూరు జిల్లా మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళదామా..!? అని అడిగితే అభివృద్ధి.. సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు... ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలు పలు కారణాలతో డీల పడిపోయి ఉన్నాయి.. ఎన్నికలకు వెళితే మనం స్థానిక సంస్థల ఎన్నికల అన్నింటిలో ఘనవిజయం సాధించే అవకాశాలు ఉంటాయని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లండి.. పెండింగ్ ప్రాజెక్టులు, ఎట్టిపోతల పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపడతాం.. మహబూబ్ నగర్ జిల్లాకు మంజూరి అయిన ట్రిపుల్ ఐటీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిద్దాం.. జూన్ మొదటి లేదా రెండవ వారం లోపు క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేద్దామని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు తెలిపారు.సాధ్యమైనంత త్వరలో నాలుగు ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలలో వేసి.. మిగతా నాలుగు ఎకరాలకు పైబడి ఉన్న రైతులకు జూన్ రెండు లేదా మూడవ వారం లోపు రైతు భరోసా డబ్బులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. జూన్ చివరి వారం నుండి వరుసగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మునిసిపాలిటీ షెడ్యూలు ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేసి జూలై చివరి వారం నుండి.. ఆగస్టు మొదటి వారంలోపు ఎన్నికలను పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చెయ్యాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.

## జూరాలకు భారీ ఇన్ ఫ్లో..
## 10 గేట్లు ఓపెన్ !

జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద వస్తున్నది. గురువారం సాయంత్రం వరకు ఎగువ నుంచి 80వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. దీంతో జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు 82,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా.. అలాగే, పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉప నదులకు వరద ఉధృతి పెరిగింది. ఫలితంగా వరద నీరంతా వచ్చి కృష్ణా నదిలో కలుస్తోంది. ప్రస్తుతం 80వేల క్యూసెక్కుల వరద వస్తుండగా.. రేపటి వరకు వరద లక్ష క్యూసెక్కులు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు.ద

## మా సైన్యం మేల్కొనేలోపే
## భారత్ దాడి చేసింది

ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10వ తేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు."భారత్ దాడులను దీటుగా తిప్పికొట్టాలని మే 9వ తేదీ రాత్రి మేం నిర్ణయించుకున్నాం. 10వ తేదీ తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే.. 4.30 గంటలకు దాడులు చేసేందుకు మా సైన్యం సిద్ధమైంది. కానీ, మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటల ముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. రావల్పిండి ఎయిర్‌పోర్టు సహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేసింది" అని ప్రధాని షరీఫ్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దాడుల ప్రణాళిక గురించి ఆర్మీ చీఫ్ మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేశారని అన్నారు.

### దాడుల తర్వాతే దారికొచ్చిన పాక్

భారత దూకుడుతత్వం ఘర్షణను మరింత పెంచిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. భారత్ దాడి చేసినప్పుడు దేశాన్ని రక్షించుకోవడం తప్పితే తమకు మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీ చీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశంతో తాను కూడా అందుకు అంగీకరించానని చెప్పారు. ఇదిలాఉంటే, పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోని మురీద్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులు చేసింది. దీంతో దిగివచ్చిన దాయాది దేశం.. కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన భారత్.. డీజీఎంవో స్థాయి అధికారుల చర్చల అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి

# నా కష్టం నాకోసం కాదు నన్ను నమ్మిన జనం కోసం

మొదటిపేజీ తరువాయి



**పేదల కొట్టేవాడు అవసరమా:** వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సోషల్ రీ ఇంజినీరింగ్ చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేసిన జగన్ మానవత్వం అంతా అర్థం చేసుకోవాలన్నారు. పేదల పొట్టకొట్టేవాడు రాష్ట్రానికి అవసరమా అని గుర్తించాలని సూచించారు. అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే అని వెల్లడించారు. సంపద సృష్టించటం తెలిసిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సూర్యఘర్ రాయితీని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములన్నీ కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇకపై రెట్టించిన ఉత్సాహం:** రాష్ట్రాన్ని వైకుంఠ పాళీ చేయొద్దని ప్రజలకు ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. వైకుంఠ పాళీ ఆటలా రాష్ట్రం కాకూడదంటే కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలన్నారు. కడప జనంతో నిండడంతో ధైర్యం వచ్చిందని, ఇక నుంచి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. శభాష్ కడప, శభాష్ దేవుని గడప అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా ప్రపంచ రికార్డ్ సృష్టించనున్నట్లు తెలిపారు. దాదాపు 2 కోట్ల మంది ఆ రోజు రాష్ట్రంలో యోగా చేయనున్నారన్నారు.

**జూన్ 12లోగా కడప స్టీల్‌ప్లాంట్ పనులు:** రాయలసీమను రాష్ట్రానికే మణిహారంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ ప్రకటించారు. 6నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తామన్నారు. అన్నమయ్య డ్యాం మళ్లీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. పోలవరం - బనకచర్ల అనుసంధానంతో రాయలసీమకు మేలు చేస్తామని అన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గండికోటలో 100 అడుగుల కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. అన్ని ప్రముఖ ఆలయాలను అనుసంధానం చేసి టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాజకీయం కోసం రాయలసీమను గత పాలకులు పట్టించుకోలేదని, అభివృద్ధితో తాము సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.

**ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతాం:** దేశానికి టెర్రరిస్టులు వల్ల ఎంత ప్రమాదమో, రాష్ట్రానికి ఆర్థిక ఉగ్రవాదుల వల్ల అంతే ప్రమాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌తో ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో నిద్రపోతానని హెచ్చరించారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతామని స్పష్టం చేశారు. తాను పడుతున్న కష్టం తనను నమ్మిన ప్రజల కోసమే అని వెల్లడించారు. ఢిల్లీలో మన పరపతి పెరిగిందన్న సీఎం, కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు.వారికి అదే చివరి రోజు: యువత భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యువతే తన బలం, యువత మీదే తన ఆశలు అని తెలిపారు.అంటూ చంద్రబాబు నినదించారు. గత పరిపాలనా భూతానికి పారిశ్రామికవేత్తలు వేనకడుగు వేశారన్నారు. విధ్వంస భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామన్న హామీతో పరిశ్రమలు మళ్లీ రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరు డ్రగ్స్, గంజాయి అమ్మినా, ఆడబిడ్డల్ని వేధించినా అదే వారికి చివరి రోజని హెచ్చరిం చారు.చంద్రబాబు అభినందనలు: మహానాడు వేదికపై ఎన్టీరామారావు విగ్రహానికి అధినేత చంద్రబాబు, పార్టీ నేతలు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి దంపతులను అభినందించారు. సీఎం అభినందనతో ఆర్ శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న శ్రీనివాస్ రెడ్డిని చంద్రబాబు ఓదార్చారు.

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు



మొదటిపేజీ తరువాయి

పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు." అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు.బంగాల్‌లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. "ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**'బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్న టీఎంసీ'**

దేశంలోని ప్రతి పౌరుడు 'వికసిత్ భారత్', అభివృద్ధి చెందిన, సంపన్న భారత్‌ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, గూండాలు స్వేచ్ఛగా తిరగడానికి వీలు కల్పించిందని మండిపడ్డారు. అలాగే తృణమూల్ స్వార్థపూరిత రాజకీయాలు పేద ప్రజలకు వారి హక్కులను దూరం చేస్తున్నాయని విమర్శించారు. బలహీన వర్గాల పట్ల మమత సర్కార్ నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు.

# తప్పు చేసినవారిని శిక్షించే పని రెడ్ బుక్‌దే

మొదటిపేజీ తరువాయి



నుంచి 11కు వచ్చారని దుయ్యబట్టారు.రెడ్ బుక్ తన పని చేసుకుపోతుంది : సీబీఎన్ ప్రజలందరి ధైర్యమని లోకేశ్ స్పష్టం చేశారు. 2029లో మళ్లీ గెలిచేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతని స్పష్టం చేశారు. చంద్రబాబుని జైల్లో పెట్టినవారిని ప్యాలెస్‌కు పరిమితం చేశారన్నారు. విధ్వంస పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా గత ప్రభుత్వం మార్చిందని ధ్వజమెత్తారు.

**తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేత**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రతీ ఒక్కరి సమస్య పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందన్నారు. మద్యం ద్వారా వేలకోట్ల ధనం గత ప్రభుత్వం లూటీ చేసిందని ఆరోపించారు. పౌరుషం, మహిళల్ని గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ కడప అని కొనియాడారు. తప్పు చేసిన వారిని శిక్షించే పని రెడ్ బుక్ చేసుకుపోతుందని చెప్పారు.డ్యాన్సులు వేసిన వైఎస్సార్సీపీ నేతలు : మహానాడుకు ముందు వర్షం పడితే కార్యక్రమం జరగదని వైఎస్సార్సీపీ వాళ్లు డ్యాన్సుల వేశారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. చంద్రబాబు సంకల్పం ముందు అవన్నీ దిగదుడుపే అయ్యాయన్నారు. ప్రకృతి సహకరించి ఇప్పుడు ఇంత చల్లగా ఆశీర్వదించటం దేవుడి స్క్రిప్ట్ అని స్పష్టం చేశారు. మహానాడులో లోకేశ్ చేసిన 6 శాసనాలు 2047కి ప్రధాన భూమిక పోషించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆరు శాసనాలను గ్రామ గ్రామాన వెళ్లి చెప్పే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. రాయలసీమ సస్యశ్యామలం : ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను సస్యశ్యామలం చేసి అపర భగీరథుడిగా నిలిచారని కడప జిల్లా ఇంచార్జి మంత్రి, పెనుగొండ ఎమ్మెల్యే సవిత కొనియాడారు. పరిశ్రమల సృష్టికర్తగా, అభివృద్ధి దిశగా రాయలసీమను మలిచారన్నారు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర మహిళలకు భద్రత, యువతకు భరోసా, కార్యకర్తలకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. కడప మహానాడులో ప్రజలు చూపిన ఉత్సాహం వైఎస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డికి స్పష్టమైన సందేశం ఇచ్చిందన్న సవిత, వారు పార్టీని మూసివేయాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ గత 5ఏళ్లు చేసిన తప్పిదాలకు జైలుకు వెళ్లక తప్పదని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. న్యాయం ఆలస్యమైనా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు, లోకేశ్?లతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

# నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర

మొదటిపేజీ తరువాయి



తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని? ప్రశ్నించారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలన్నారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసుకదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు."గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్, గౌరవం ఉంటుంది." - కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్న ఆమె, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.

**నా మీద పడి ఏడిస్తే ఎలా? :** 'నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయ్యింది కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.' అని కవిత అన్నారు.

**ఆ భేటీ తర్వాతే గోదావరి - బనకచర్ల :** తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని కవిత అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరి-బనకచర్ల చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరి-బనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. గోదావరి-బనకచర్ల అంశం వచ్చినప్పుడు పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

**నాపై ప్రతాపం చూపితే ఎలా :** లీకు వీరుడా, లీకు వీరులా తెలియాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్? చేశారు. వెన్నుపోటు పొడవడం తన లక్షణం కాదని, నేరుగానే పోరాడతానన్నారు. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. లేఖలో తాను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుగా ఉందా? అని ప్రశ్నించారు. కడుపులో విషం పెట్టుకొని బయటకు నవ్వుతూ ఉండనన్న ఆమె, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి వందల లేఖలు రాశాను తప్పేమిటన్న కవిత, దొంగలను పట్టమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని నిలదీశారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
శుక్రవారం- 30 - మే - 2025

# సంపాదకీయం

## పాకిస్థాన్‌కు గుణపాఠం ఎలా

భారత్, పాకిస్థాన్‌ల మధ్య మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈ సారి భారతదేశం నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని, పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పి తీరుతుందనే విషయమై స్పష్టమైన సంకేతాలు లభిస్తున్నాయి. దేశ విభజన కాలం నుంచీ పాకిస్థాన్ భారతదేశం పట్ల ఎన్నో దురాగతాలకు పాల్పడింది. మరెన్నోసార్లు భారత్ చేతుల్లో దెబ్బతిన్నది. అయినా ఆ దేశం వైఖరి మారడం లేదు. మత రాజ్యంగా మారడమే పాకిస్థాన్‌కు ప్రాణాంతకంగా మారుతోందా? ఆ దేశ పాలకులు తొలినాటి నుంచీ అనుసరిస్తున్న విధానాలు ఏ గుణపాఠాలు నేర్పుతున్నాయి? ‘నీవు కనుక నా స్నేహితుడువి కాకపోతే ఈ పాటికి నేను నిన్ను చంపేసి ఉండేవాడిని..’ అని ఒక సాయంత్రం ప్రముఖ ఉర్దూ రచయిత సాదత్ హసన్ మంటోతో ఒక హిందూ మిత్రుడు యధాలాపంగా అన్నాడట. దేశ విభజన సమయంలో భారతదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించిన మంటో ఆ మరుసటి రోజే పాకిస్థాన్ వెళ్లిపోయారు. అక్కడ కూడా పెచ్చరిల్లుతున్న ఉన్మాద పరిస్థితులను, అసహనాన్ని చూసి ఆయన తట్టుకోలేకపోయారు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన సాదత్ హసన్ మంటో ఈ విభజనను ఒక బీభత్స విషాదంగా, రాజకీయ సామాజిక ఉన్మాదంగా అభివర్ణించారు. ఈ అర్థరహిత మతోన్మాదాన్ని ఆయన ప్రతీకగా తీసుకుని ‘తోబాటేక్ సింగ్’ అనే కథను రచించారు. దేశ విభజన వల్ల జరిగిన దుష్పరిణామాలను వివరిస్తూ ఆర్ఎస్ఎస్ మేధావి రాంమాధవ్ కూడా తన పుస్తకం ‘%ప్త్రవ ఎఐఅఎబఝ ౖఝతీఝఎఅస్త్రఎ%’లో సాదత్ హసన్ మంటో రచనలను ఉటంకించారు. పాకిస్థాన్ ఒక స్వీయ విచ్ఛిన్నకర శక్తిగా మారే పరిణామం గురించి మంటో ఆనాడే ఊహించారు. ‘మీరు పాకిస్థాన్‌కు సైనిక సహాయం చేస్తున్నారంటే మా ముల్లాలను సాయుధం చేస్తున్నారన్నమాట’ అని ఆయన 1950లలో ‘లెటర్స్ టు అంకుల్ శామ్’ పేరిట వరుసగా రాసిన వ్యాసాల్లో వ్యాఖ్యానించారు. సంగీతం, కళలు, సాహిత్యం కవిత్వంపై నిషేధం విధించే రోజులు వస్తాయని ఆయన ‘అల్లా దయతో’ అన్న శీర్షికతో రాసిన వ్యాసంలో ఆనాడే ఊహించారు. ‘మా నాన్న ఊహించినట్లే పాకిస్థాన్‌లో అసహనం తీవ్రంగా పెచ్చరిల్లిపోయింది.. ఎందరో ప్రచురణ కర్తలు, జర్నలిస్టులను మతోన్మాదులు హత్య చేశారు..’ అని మంటో కుమార్తె నస్రత్ వాపోయారు. ‘ఇస్లామిస్టులు వేరు, ముస్లింలు వేరు..’ అని ప్రముఖ రచయిత పుస్తకంలో రాశారు. ఇస్లామిస్టులు మతరాజ్యాన్ని కోరుకుంటే, ముస్లింలు ఆధ్యాత్మికతను కోరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా వలస పాలనలో కునారిల్లుతున్న పరిస్థితుల్లో ప్రభవించిన పాకిస్థాన్ ముస్లిం ఉదారవాదులకు, వారిలో ఉన్న సూఫీ తత్వానికి, ప్రజాస్వామ్యానికి, బహుళ మతస్తులకు వేదికగా మారుతుందని అనేక మంది కలలు కన్నారు. అయితే విషాదకరంగా ఆ దేశం ఒక మత రాజ్యంగా మారిపోయింది. భారత్ నడిచిన దారిలో సాగలేదు. భవిష్యత్తులో హిందువులు హిందువులుగా, ముస్లింలు ముస్లింలుగా ఉండరని, మతం వారి వ్యక్తిగత విశ్వాసంగానే ఉన్నప్పటికీ వారు ఈ దేశ పౌరులుగా ఉండిపోతారని ప్రకటించిన పాకిస్థాన్ వ్యవస్థాపకుడు జిన్నా ఆ తర్వాత తన మాటలకు కట్టుబడకుండా తన దేశాన్ని మత రాజ్యంగా మార్చారు. దళితుల రాజకీయ హక్కులకోసం పోరాడుతూ జిన్నాకు సన్నిహితుడైన జోగేంద్రనాథ్ మండల్ దేశ విభజన తర్వాత పాకిస్థాన్ తొలి న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1948లో భారత పాక్ యుద్ధం, మత కల్లోలాల తర్వాత ఆయనకు కీలకమైన ఫైళ్లు ఇవ్వడం నిరాకరించారు. ఇస్లాంను పాకిస్థాన్ అధికార మతంగా ఆ దేశ తొలి ప్రధాని లియాఖత్ అలీఖాన్ ప్రకటించిన తర్వాత మండల్‌పై దూషణలు, దాడులు పెరిగిపోయాయి. 1950 అక్టోబర్‌లో జోగేంద్రనాథ్ మండల్ కలకత్తాకు పారిపోయి రావాల్సి వచ్చింది. పాకిస్థాన్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు. 1965లో దేశాధ్యక్ష పదవిని నిలబెట్టుకునేందుకు ఎన్నికలను రిగ్ చేసి గెలిచిన అయూబ్ ఖాన్ తనపై ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు ‘ఆపరేషన్ జిబ్రాల్టర్’ పేరిట వేలాది పాక్ సైనికులను సివిల్ దుస్తులతో కశ్మీర్‌లోకి పంపారు. ఆపరేషన్ జిబ్రాల్టర్ మాత్రమే కాదు, భారత సరఫరాలను అడ్డుకునేందుకు జమ్మూ%-%కశ్మీర్‌లో అఖ్నూర్ వంతెనను స్వాధీనం చేసుకునే లక్ష్యంతో నిర్వహించిన ఆపరేషన్ గ్రాండ్ స్లామ్ కూడా విఫలమైంది. అయినప్పటికీ ఆయనను విమర్శించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రించారు. పాకిస్థాన్ సంరక్షకుడుగా సుప్రసిద్ధుడైన అయూబ్ ఖాన్ మరో దశాబ్దం పాటు అధికారంలో కొనసాగగలరని చాలా మంది భావించారు. నాలుగేళ్లలోనే ప్రజాగ్రహం ఆయనకు వ్యతిరేకంగా పెల్లుబుకింది. లక్షమందిని నిర్బంధించినా, వందల మందిని హతమార్చినా ఆయన గద్దె దిగాల్సి వచ్చింది. 50లక్షల మంది కశ్మీరీలకోసం పది కోట్ల మంది పాకిస్థానీయుల ప్రాణాలను పణంగా పెట్టలేమని ఆయన చెంపలేసుకున్నారు. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపుకుంటూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో పనిచేసిన అనేకమంది విదేశీ జర్నలిస్టులు ఈ వాస్తవాన్ని తమ వ్యాసాల్లో, పుస్తకాల్లో చిత్రించారు. కశ్మీర్ అనేది పాక్ వ్యూహాత్మక సంస్కృతిపై ఆధిపత్యం చలాయిస్తోందని ‘ద టైమ్స్’ విలేఖరి అనాటో లెవియన్ తన పుస్తకం ‘పాకిస్తాన్%-% ఏ హార్డ్ కంట్రీ’లో వ్యాఖ్యానించారు. ఇదే పాకిస్థాన్‌కు తీరని నష్టం చేసిందని, దీనివల్ల ఆ దేశం పూర్తిగా విచ్ఛిన్నమయ్యే అవకాశాలు లేకపోలేదని ఆయన పదేళ్ల క్రితమే రాశారు.

## ప్రాణంపోసే నిర్ణయం

అనునిత్యం నెత్తుటి చరిత్ర రచిస్తున్న రహదారులపై దుర్మరణాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేసింది. సోమవారం విడుదలైన ఒక నోటిఫికేషన్ ప్రకారం ఇకపై రోడ్డు ప్రమాదాల్లో చిక్కుకున్నవారికి ఆస్పత్రుల్లో నగదురహిత చికిత్స వెనువెంటనే అందుతుంది. ప్రమాద బాధితులకు లక్షన్నర రూపాయల వరకూ చికిత్స సదుపాయం లభించటంతోపాటు వారం రోజుల వరకూ వైద్య సేవలు పొందే వెసులుబాటునిచ్చారు. దేశంలో ఏ రోడ్డుపై ప్రమాదం జరిగినా ఈ పథకం వర్తిస్తుందని నోటిఫికేషన్ చెబుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నాక 2015 జూలైలో ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలను ప్రస్తావించారు. బాధితులకు చికిత్స చేయటంలో ఆస్పత్రులు వెనుకంజ వేయకుండా నగదురహిత వైద్యానికి వీలుకల్పిస్తామని ఆ సందర్భంలోనే చెప్పారు. అది ఇన్నాళ్లకు సాకారమైంది. ప్రమాదాల నియంత్రణకు కేంద్రం అనేక చర్యలు తీసుకుంటూనేవుంది. కానీ పెద్దగా ఫలితాన్నిస్తున్న జాడ కనబడదు. ఏటా వెల్లడయ్యే గణాంకాలే ఇందుకు సాక్ష్యం. కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మొన్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మాట్లాడుతూ ఏటా మన రహ దారులపై దాదాపు 4,80,000 ప్రమాదాలు సంభవిస్తున్నాయని, 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు అందరూ దిగ్భ్రాంతి చెందారు. ఈ ప్రమాద మృతుల్లో 60 శాతం మంది 18%-%34 యేళ్ల మధ్య వయస్కులేనని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా తన మంత్రిత్వశాఖ నిస్సహాయతను కూడా వివరించారు. 2024 ఆఖరుకల్లా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య 50 శాతం మేరకు తగ్గించాలని నిర్ణయించుకున్నా ఏమాత్రం సాధ్యపడలేదని, పైపెచ్చు అవి మరింత పెరిగాయని ఆయన ఒప్పుకున్నారు. ప్రమాదాల నివారణ మాట అటుంచి బాధితులకు సకాలంలో వైద్యసాయం అందితే చాలామందిని మృత్యుముఖం నుంచి బయటకు తీసుకురావొచ్చని నిపుణులు ఎప్పటినుంచో చెబుతున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవిస్తే చికిత్స ఆలస్యం కావటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ డబ్బు విదిలిస్తే తప్ప చికిత్సకు ముందుకురాని ఆస్ప త్రుల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది గమనించే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకంలో క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందే వెసులుబాటు కల్పించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక అదికాస్తా అటకెక్కింది. ప్రపంచంలో రోడ్డు ప్రమాదాల బెడదపై నాలుగేళ్లక్రితం ఐక్యరాజ్యసమితి దృష్టి సారించింది. 2021%-%30 మధ్య ఈ ఉదంతాల్లో మరణాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని లక్ష్యనిర్దేశం చేసింది. ఆ మాటెలా వున్నా కేవలం పెను వేగంతో వెళ్లే వాహనాల వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటా యన్నది నిజం కాదు. మొన్న మార్చిలో జరిగిన సదస్సులో కేంద్రమంత్రి గడ్కరీయే ఈ విషయాన్ని అంగీకరించారు. ఇరుకురోడ్డని, మలుపు వున్నదని, వేగం తగ్గించాలని సూచించే బోర్డులూ, మార్కింగ్‌లూ అవసరమైనచోట్ల లేకపోవటం దగ్గర్నుంచి నిర్మాణపరంగా వుండే లోపాల వరకూ అనేకానేక మైనవి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సివిల్ ఇంజనీర్లు




మొదలుకొని కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్ల వరకూ ఎవరికీ దీనిపై జవాబుదారీతనం లేదు. సవివర ప్రణాళికా నివేదిక (డీపీఆర్)లు నాసిరకంగా వున్నా అడిగేవారు లేరు. ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి రావటం వల్ల లోపాలను ముందు గానే సులభంగా పసిగట్టడం సాధ్యమవుతోంది. వాటిని అనుసరిద్దామన్న ఆలోచన కూడా రాదు. అతి తక్కువ ప్రమాదాలు జరుగుతున్న ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్పెయిన్ దేశాల్లో ఎలాంటి విధానాలు అనుసరిస్తున్నారో గమనించి, వాటిని అమల్లోకి తెచ్చినా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అసలు మన రోడ్ల నాణ్యతకూ, అమ్మే వాహనాలకూ సంబంధమే లేకుండా పోయింది. అమ్మ కాలు పెంచుకోవటం కోసం అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి, బ్యాంకు లోన్ల సదుపాయం కల్పించి జనంలో వ్యామోహాన్ని పెంచటం రివాజైంది. ద్విచక్ర వాహనాలు సైతం వాయు వేగంతో పోయేలా డిజైన్ చేస్తుంటే...అవి నిండా ఇరవయ్యేళ్లు లేనివారి చేతికొస్తుంటే ప్రమాదాలు జరగటంలో వింతేముంది? రోడ్డు ప్రమాదాల విషయంలో సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని అప్పటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ రాధాకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కేరళ, యూపీ, నాగాలాండ్ మినహా మరే రాష్ట్రమూ రహదారి భద్రతకు సంబంధించిన విధానమే రూపొందించుకోలేదని ఆ కమిటీ నివేదిక ఎత్తిచూపింది. డ్రైవింగ్ లైసె న్సుల జారీలో, భద్రతా నిబంధనల అమలులో ప్రభుత్వాలు అలసత్వాన్ని చూపుతున్నాయని చెప్పింది. ఇప్పటికైనా అన్ని రాష్ట్రాలూ ఈ లోపాలన్నిటినీ సరిదిద్దుకున్నాయో లేదో సందేహమే! తొలి గంటలో చికిత్స ప్రారంభిస్తే గాయపడినవారిలో కనీసం 50 శాతంమందికి ప్రాణాపాయం తప్పుతుందని వైద్య నిపుణులంటున్న మాట. గతంలో అయితే అసలు ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఆస్పత్రికి తరలించటానికి ఎవరూ ముందుకొచ్చేవారు కాదు. పోలీసులు తమనే అనుమాని తులుగా చూస్తారని, కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తుందని చాలామంది భయపడేవారు. ఇందుకు సంబంధించిన నిబంధనలు మార్చాక ఈ విషయంలో చాలా మార్పువచ్చింది. నగదు రహిత చికిత్స అందించటానికి వీలుకల్పించే చర్య ప్రశంసనీయమైనది. కానీ అంతకన్నా ముందు ప్రమాదా లకు దారితీస్తున్న పరిస్థితుల్ని చక్కదిద్దటానికి ప్రయత్నించాలి. అన్ని స్థాయిల్లో జవాబుదారీతనం నిర్ణయించాలి. అప్పుడుగానీ ప్రమాదాల నియంత్రణ సాధ్యంకాదు.

## అచ్చం ట్రంప్ విధానాలనే

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గమనించుకుంటున్నారో లేదో గానీ ప్రపంచంలో ఎక్కడ ఎన్ని కలు జరిగినా ఆయన చర్చనీయాంశం అవుతున్నారు. గెలుపోటముల్ని ప్రభావితం చేస్తున్నారు. ఇటీవల కెనడా ఎన్నికల్లో ట్రంప్ పట్ల మెతకగా వ్యవహరించిన కన్సర్వేటివ్‌లు ఓటమిపాలై, ఊహించని రీతిలో అధికార లిబరల్ పార్టీ గెలుపొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోనూ అదే జరిగింది. అనుకరిస్తూ ఆస్ట్రేలియా ఎన్నికల్లో తిరుగులేని గెలుపు సాధించాలనుకున్న విపక్ష కన్సర్వేటివ్ పార్టీ అపజయాన్ని మూటకట్టుకోవటమే కాదు... ఆ పార్టీ గెలిస్తే ప్రధాని అవుతారనుకున్న నాయకుడు పీటర్ డటన్ సైతం ఓటమి పాలయ్యారు. 2004 తర్వాత వరసగా రెండోసారి కూడా అధికారం నిలబెట్టుకున్న పార్టీగా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ చరిత్ర సృష్టించింది. ఇక సింగపూర్‌లో ఎప్పటిలా పద్నాలుగోసారి సైతం అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) తిరిగి అధికారంలోకి రావటం వింతేమీ కాదుగానీ... ఆ పార్టీ నేత, ప్రధాని లారెన్స్ వాంగ్ ప్రచారసభల్లో ట్రంప్‌పై రణభేరి మోగించారు. అమెరికా విధించిన సుంకా లకు ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించారు. అసలు అమెరికాకు సింగపూర్ నుంచి ఎగుమతులు చేసేదే లేదని స్పష్టం చేశారు. 97 స్థానాలున్న సభలో ఆ పార్టీ 87 స్థానాలు గెల్చుకోవటం గతంలో కూడా జరిగినా ఈసారి వోటు శాతాన్ని సైతం 66.57కి పెంచుకుని చరిత్ర సృష్టించింది. ఇక రుమేనియాలో మాత్రం ట్రంప్‌ను తలకెత్తుకున్న తీవ్ర మితవాదపక్షం అలయెన్స్ ఫర్ ది యూనిటీ ఆఫ్ రుమేనియన్స్ (ఏయూఆర్) నాయకుడు జార్జి సైమన్ తొలి రౌండ్‌లో గెలుపొందారు. ఈ నెల 18న జరగబోయే రెండో రౌండ్ ఎన్నికల్లో సైతం ఆయనదే విజయమన్న అంచనాలున్నాయి. వచ్చే సెప్టెంబర్‌లో ఎన్నికలు జరగబోయే నార్వేలో కూడా ట్రంప్ ప్రభావం కనబడుతోంది. అక్కడి అధి కార లేబర్ పార్టీకి ఓటమి తప్పదని జనవరిలో వివిధ సర్వేలు ప్రకటించగా, ఆ మరుసటి నెలకల్లా అంతా మారిపోయింది. ఇప్పుడు లేబర్ పార్టీయే గెలుపుగుర్రంగా కనబడుతోంది. కరోనా దాపురించినప్పటి నుంచీ ఆస్ట్రేలియా ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ముఖ్యంగా మూడేళ్లుగా ఆ దేశంలో ఉత్పాదకత తీవ్రంగా దెబ్బతింది. ద్రవ్యోల్బణం పెరిగింది. దాన్ని తగ్గించటానికి ఆస్ట్రేలియా రిజర్వ్‌బ్యాంక్ 13 సార్లు వడ్డీరేట్లు పెంచింది. ఫలితం లేకపోగా అధిక ధరల కారణంగా కొనుగోళ్లు ఆగిపోయి గృహనిర్మాణ రంగం పడకేసింది. వీటన్నిటి వల్ల జీవన ప్రమాణాలు పడిపోయాయి. ఇవన్నీ చూసి తదుపరి ఎన్నికల్లో తమదే విజయమని కన్సర్వే టివ్ పార్టీ కలలుగంది. అమెరికాలో ట్రంప్‌కు పెరుగుతున్న మద్దతు చూసి అదే తరహా ప్రకటనలు చేసి ఆ పార్టీ నాయకుడు డటన్ మొదట్లో వోటర్ల మెప్పు పొందినమాట వాస్తవం. ప్రభుత్వ రంగంలో 40,000 ఉద్యోగాలు రద్దుచేస్తామని, వలసల విషయంలో కఠినంగా వుంటామని, ఉదార వాద విధానాలైన భిన్నత్వం, అందరినీ కలుపుకొనిపోవటం వగైరాలకు కాలం చెల్లిందని ఆయన పదే పదే ప్రకటించారు. ఆస్ట్రేలియా మొదటి నుంచీ అమెరికా మిత్ర దేశమే. అయినా ట్రంప్ ఏమాత్రం కనికరించలేదు. అందరితోపాటు ఆస్ట్రేలియాపైనా భారీయెత్తున సుంకాలు పెంచుతా మని



ప్రకటించారు. ఇవింకా అమల్లోకి రాకపోయినా అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం కారణంగా అసలే అంతంతమాత్రంగా వున్న ఆర్థిక వ్యవస్థ మరింత అనిశ్చితిలోకి పోయింది. ఈ దశలో డటన్ తనకు ట్రంప్‌తో వున్న వ్యక్తిగత సాన్నిహిత్యం వల్ల ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థను సునాయాసంగా గట్టెక్కిస్తానని హామీ ఇచ్చారు. కానీ ట్రంప్ దూకుడు కారణంగా స్టాక్ మార్కెట్లన్నీ బోల్తా కొట్టడంతో డటన్‌కు దిక్కుతోచలేదు. దాంతో ట్రంప్ ప్రస్తావన మానుకున్నారు. కానీ అప్పటికే జరగా ల్సిన నష్టం జరిగిపోయింది. జనం లేబర్ పార్టీకే వోటేయాలన్న నిర్ణయానికొచ్చారు. సింగపూర్ సైతం ఆర్థిక అస్థిరతలో కొట్టుమిట్టాడుతోంది. అసలే వాణిజ్యం దెబ్బతిని వుండగా ట్రంప్ అధిక సుంకాల ప్రకటన మరింత దెబ్బ తీసింది. ఆస్ట్రేలియా మాదిరే ఆ దేశంలోనూ పౌరులకు సొంతిళ్లు సమకూర్చుకోవటం సమస్యగా మారింది. పెరిగిన ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం, ఉద్యో గాలు కోల్పోతామన్న భయాందోళనలు ప్రజల్ని వణికిస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అంచనాల కన్నా జీడీపీ చాలా తగ్గి 3.8 శాతానికొచ్చింది. వచ్చే త్రైమాసికంలో అది 2 శాతం మించక పోవచ్చు. ట్రంప్ సుంకాల బెదిరింపు సరేసరి. అందుకే ఈ అనిశ్చితిలో పాలకపక్షాన్నే మరోసారి గెలిపించటం ఉత్తమమన్న నిర్ణయానికొచ్చారు. కనుకనే పీఏపీ వోట్ల శాతం 61.2 నుంచి 65.67కి పెరి గింది. సింగపూర్ ఎన్నికల్ని విదేశీ మదుపుదార్లు, అంతర్జాతీయ మీడియా, వివిధ దేశాల ప్రభుత్వాలు శ్రద్ధగా గమనించాయి. ఈ అయిదేళ్లూ సింగపూర్ ఎదుర్కొన్న సమస్యలు అలాంటివి మరి. ఏతావతా ఇప్పటికి ఒక్క రుమేనియా మినహాయించి ట్రంప్‌ను చూసి వాతలు పెట్టుకుంటున్న నాయకులంతా ఊహించని ఓటమితో ఖంగుతింటున్నారు. నిరుడంతా మితవాద పక్షాలు ఎక్కడి కక్కడ విజయం సాధించగా, ప్రస్తుతం ఆ పక్షాలకు ఎదురుగాలి వీస్తోంది. అయితే గెలిచిన పక్షాలు చుట్టుముడుతున్న ఆర్థిక సంక్షోభాలకు ఎదురీదటం, జనం మెప్పు పొందటం అంత సులభమేమీ కాదు. ప్రపంచంతోపాటే మనమూ అని ఈ సంక్షోభాల్ని సరిపెట్టుకునే పరిస్థితుల్లో వారు లేరు. కనుక సమస్యలకు దీటైన పరిష్కారాలు కనుగొనటానికి గద్దెనెక్కిన నాయకులు ప్రయత్నించాల్సి వుంది. వారి మాటెలావున్నా ప్రపంచమంతటా తన కారణంగా మితవాద పక్షాలు బోల్తా కొట్టడాన్ని చూసైనా ట్రంప్ తన విధానాలను మార్చుకుంటారా, లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ఉమ్మడి చితిపేర్పు

‘యుద్ధం’ రెండక్షరాల మాటే, ‘శాంతి’ కూడా అంతే! విచిత్రంగా, చావుబతుకులు రెంటినీ ఇముడ్చుకున్నవి కూడా ఆ రెండేబీ జీవన ప్రవాహానికి రెండు వైపులా కాపుకాసే తీరాలూ, మనిషిని ఇరువైపులా మోహరించిన భిన్న ధ్రువాలూ అవేబీ వాటి మధ్యనే మానవ సంచారం. లియో తొలు స్తాయ్ ‘వార్ అండ్ పీస్’ పేరుతో, నిర్దిష్ట స్థలకాలాల నేపథ్యంతో రచించిన ఐతిహాసిక నవలలో మార్చి మార్చి జరిగే ఆ సంచారాన్ని అత్యద్భుతంగా, ఆర్ద్రంగా కళ్ళకు కట్టిస్తాడు. యుద్ధమూ, శాంతీ మనిషితోనే పుట్టి ఉంటాయి. బహుశా మనిషి తొలి యుద్ధం సాటిమనిషితో కాదు, ప్రకృతి శక్తులతో! అది బతకడానికి మొదలైన యుద్ధంబీ మనుషులొకరి నొకరు చంపుకునే యుద్ధం ఆ తర్వాత వచ్చిందిబీ నాగరికత ముదిరినకొద్దీ అది మహాయుద్ధాల స్థాయికి చేరింది. శాంతి అన్నది యుద్ధమనే రెండు క్రూర సింహాల మధ్య ఇరుక్కున్న బెదురుచూపుల లేడికూనా, మండు టెడారిలో అక్కడక్కడ మరులుగొలిపే శీతలజలచ్ఛాయా అయింది. మనిషి ఒంటిగా ఉన్నప్పుడు బతకనిచ్చే, బతుకునిచ్చే శాంతినే కోరుకుంటాడుబీ పదిమందిలో ఒకడైనప్పుడే యుద్ధపిపాసి అవుతాడు. ఈ చంచలత్వం మనిషి స్వభావంలోనే ఉంది. తన శాంతి యుత అస్తిత్వానికే చేటు వచ్చినప్పుడు చావో, రేవో తేల్చుకోవాలనుకోవడం సహేతుకమేబీ కానీ ఏదో ఒక విస్తరణ దాహంతో రక్తపుటేరులు పారించడంలోనే ఎక్కువ చరిత్ర మూటగట్టుకున్నాడు. తన లక్షల సంవత్సరాల మనుగడలో శాంతియుత సహజీవనంపై ఇంతవరకు ఏకీభావానికి రాలేక పోయాడు. అతని అనేకానేక విజయాలను నిలువునా వెక్కిరించే మహా వైఫల్యం అదే. ప్రకృతి ప్రణాళికలో లేని బలవంతపు చావును కొని తెచ్చుకునే వికటించిన తెలివి మనిషిది. ప్రపంచ సాహిత్యంలోని అనేక శిఖరాయమాన రచనల్లో యుద్ధమే ఇతివృత్తం. దేశ కాలాలు, భాషా సంస్కృతులు వేరైనా అవి ఒక్కలానే యుద్ధభాష మాట్లాడాయి, యుద్ధ సంస్కృతిని చిత్రించాయిబీ యుద్ధం తెచ్చిపెట్టే అపార విధ్వంసంపై, సృష్టించే దుఃఖసముద్రాలపై ఒక్క గుండెతోనే స్పందించాయి. యుద్ధాలను గర్హించే పాత్రలకూ, ఆకాశానికెత్తే పాత్రలకూ కూడా ఒకే గౌరవాన్ని కట్టబెట్టాయి. యుద్ధాలు తగవంటూనే పోరాడి ప్రాణాలు బలిపెట్టిన వీరులకు హారతి పట్టాయి. మహాభారతాన్నే తీసుకుంటే, యుద్ధం వద్దన్నవారు కూడా యుద్ధంలోకి దిగిపోయినప్పుడు, విదురుడొక్కడే ఒంటరిగా ఒడ్డున మిగిలిపోతాడు. అంతవరకు కురుపాండవులుభయుల శ్రేయస్సునూ కోరుకున్న భీష్మ పితామహుడు




యుద్ధంలో పాండవ పక్షాన్ని నిర్దాక్షిణ్యంగా నరికి పోగులుపెడతాడు. చస్తే యుద్ధంలోనే చావాలి, ఇంట్లో రోగమొచ్చి చావడం కన్నా పాపమేదీ ఉండదని ఉద్బోధిస్తాడు. అర్జునుడు తనను చంపుతానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ప్రాణభయంతో వచ్చి తనను కలిసిన సైంధ వునితో ఆచార్య ద్రోణుడూ అదే అంటాడుబీ ‘మృత్యువుకెందుకు భయపడుతున్నావు, వెళ్ళి యుద్ధం చేయి, ఎవరూ భూమ్మీద శాశ్వతం కాదు, అందరూ పోయేవాళ్ళే’ నంటాడు. ‘వార్ అండ్ పీస్’లో మరియా దిమిత్రెవ్నా అనే పాత్ర, తన కొడుకులు నలుగురు సైన్యంలో ఉన్నారనీ, అయినా తనకు చింత లేదనీ, చావనేది ఇంట్లో పడుకుని ఉన్నా వస్తుందనీ సగర్వంగా అంటుంది. యుద్ధానికి ఎందుకు సిద్ధమవుతున్నావని పియర్ అనే పాత్ర తన మిత్రుడు ప్రిన్స్ ఆంద్రైని అడిగినప్పుడు, ‘ఏమో, ఎందుకో నాకే తెలియదు, ఇప్పుడు జీవిస్తున్న జీవితం నాకు నచ్చడంలే’దని అతనంటాడు. హోమర్ కృతి ‘ఇలియడ్’లో ట్రాయ్ రాకుమారుడు హెక్టర్, అర్జునుడిలానే యుద్ధాన్ని ద్వేషిస్తాడు, తన భార్య శత్రువుకి బానిసగా చిక్కి ఊడిగం చేసే దృశ్యాన్ని ఊహించుకుని కుంగిపోతాడు, అయినా సరే యుద్ధం చేసి అఖిలీస్ చేతిలో మరణిస్తాడు. అఖిలీస్ చంపడంలోనే వెర్రి ఆనందాన్ని అనుభ విస్తాడు, అదే ఉత్తమోత్తమ పుణ్యకార్యమనుకుంటాడు, ఆ రోజుకి యుద్ధమైపోయాక మళ్ళీ మనిషై పోతాడు. తను రథానికి కట్టి ఈడ్చుకొచ్చిన హెక్టర్ మృతదేహాన్ని యాచించడానికి అతని తండ్రి ప్రియామ్ వచ్చినప్పుడు, అతణ్ణి సగౌరవంగా ఆహ్వానించి శవాన్ని అప్పగించి పంపిస్తాడు. యుద్ధవ్యతిరేకతా, యుద్ధప్రియత్వాల మధ్యబీ మానుష, అమానుషత్వాల మధ్య మనిషి ఊగిస లాట ఆశ్చర్యం గొలుపుతుందిబీ క్షతగాత్రుడై పడున్న శత్రువీరుడు ఆంద్రైని చూసి నెపోలియన్ గుండె కరుగుతుంది. తన చేతిలో మరణించిన వాలిపై పడి తారా, రావణునిపై పడి మండోదరీ హృదయ విదారకంగా రోదిస్తున్నప్పుడు రాముడు మ్రాన్పడి ఉండిపోతాడు. ఏ యుద్ధంలోనైనా విజేతలు, పరాజితులన్న తేడా కేవలం సాంకేతికమేబీ అంతిమ విజయం మృత్యు, విధ్వంసాలదే! విజేత పక్షానికి చెందిన గర్భవతి ఉత్తర, భర్త అభిమన్యుని మరణానికి కన్నీరుమున్నీరవుతుంది. ఉప పాండవులను పోగొట్టుకున్న ద్రౌపది కడుపుకోతా, నూరుగురు కొడుకులను కోల్పోయిన గాంధారి గర్భశోకమూ ఒక్కటే అవుతాయి. నివాసాలు శ్మశానాలవుతాయి, ఊళ్ళు కాలిబూడిదవుతాయి,కొంపలు కొల్లేరవుతాయి, ఖజానాలు ఖాళీ అవుతాయి, శవాల గుట్టల మధ్య బతికున్నవాళ్లు జీవచ్ఛ వాలవుతారు. గాంధారి శోకం శాపమై యదువంశాన్ని పట్టి కుదుపుతుంది, యుద్ధం ఇంకో యుద్ధానికే బీజావాపమవుతుంది, విధ్వంసం మరో విధ్వంసానికే దారి తీయిస్తుంది. శాంతి, రెండు యుద్ధాల మధ్య విరామ చిహ్నామవుతుంది. ఎంతో ఎదిగామనుకునే ఈ రోజున కూడా యుద్ధానికీ, శాంతికీ మధ్య ద్వైదీభావాన్ని మనిషి జయించలేకపోతున్నాడుబీ ఉండి ఉండి యుద్ధోన్మాది అవుతూనే ఉన్నాడు, భేరీలు మోగిస్తున్నాడు, నినాదాలు ఎలుగెత్తుతున్నాడు! ఇందుకు ఏ ఒక్కరో బాధ్యులు కారు,

శుక్రవారం- 30 - మే - 2025

## పవన్ కళ్యాణ్ గారి పీఎస్ చక్రవర్తి గారికి సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు మర్యాదపూర్వ స్వాగతం



వరదయ్యపాలెం (**కదిలించే వార్త**) **మే 29:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం ఉన్న శ్రీ పల్లి కొండేశ్వర దేవస్థానం దర్శనానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ గారి పిఎస్ చక్రవర్తి గారు మరియు వారి కుటుంబ సభ్యులకు సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు మర్యాదపూర్వ స్వాగతం పలికి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి వారికీ జనసేన పార్టీ నాయకులు మరియు గుడి టెంపుల్ ఈవో వారి సమక్షంలో గజమాలతో వారికి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజ్ కమిటీ సభ్యులు కొండ మురళి, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ,తడ, శ్రీనివాసులు, , జనసేన నాయకులు, బాలమురళి కృష్ణ, పసుపులేటి విజయ్ కుమార్, ఠాగూర్, టిడిపి నాయకుడు చికెన్ చిన్న, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు తో సత్యవేడు పరిశీలకులు
### -'మహానాడు' పర్యవేక్షణపై మాటమంతీ..!



సత్యవేడు (**కదిలించే వార్త**) **మే 29:** తెలుగుదేశం పార్టీ అత్యున్నత ప్రతిష్టాత్మకమైన 'మహానాడు' కార్యక్రమ పర్యవేక్షణ తీరును సత్యవేడు పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు , సిఎం చంద్రబాబు నాయుడు కు వివరించారు.బుధవారం కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో సిఎం చంద్రబాబుతో కలిసిన చంద్రశేఖర్ నాయుడు మహానాడు పర్యవేక్షన , నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానం పలుకుతున్న తీరు, శ్రేణుల్లో ఆనందోత్సాహాలు , భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై మాటమంతీ జరిపారు.ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు , ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

## ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ
### పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వృద్దాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ మరియు వివిధ రకాల పెన్షన్లు ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు జూన్ నెలకు సంబందించి జూన్ 1 వ తేది ఆదివారము శెలవు దినము అయినందున 31.05.2025 వ తేదీన ఉదయం 06.30 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పులివెందుల పురపాలక కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులు అందరూ ఇంటి వద్దనే అందుబాటులో ఉండి ఉదయం 06.30 గంటల నుండి పెన్షన్ పొందవలసినదిగా తెలియజేయడమైనది.పెన్షన్ దారులు ఎవ్వరూ సచివాలయం దగ్గరకు గానీ, మరి ఏ ఇతర ఆఫీసుల వద్దకు కానీ వెళ్ళవలసిన అవసరం లేదు అని తెలియజేయడ మైనది.

## పులివెందుల నియోజవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి
### ముఖ్యమంత్రికి వినతినందించిన టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** డప పరిసర ప్రాంతంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పులివెందుల సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి వినతిని అందించారు. వీటిలో భాగంగా గడచిన వైకాపా ప్రభుత్వంలో అనాలోచితంగా అస్తవ్యస్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు మరుగున పడ్డాయని వాటి ఫలితంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వాటిపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి సహకరించవలనని విజ్ఞప్తి చేశారు. అనంతరం మహానాడు ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయడం గురించి బీటెక్ రవి మరియు సీనియర్ తెలుగు దేశం నాయకులతో సమాలోచనలు నిర్వహించారు.



## ఉత్సాహంగా మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు
### అత్యధికంగా తరలిన టిడిపి శ్రేణులకు భోజనాల ఏర్పాటు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** కడప రూరల్ ప్రాంతంలో ఏర్పాటు చేసినటువంటి మహానాడు కార్యక్రమాలకు పులివెందుల నియోజకవర్గ పరిధిలో టిడిపి శ్రేణులు అత్యంత ఉత్సాహంగా అధిక సంఖ్యలో తరలిరాగా పులివెందుల మార్గం నుండి కడపకు తరలి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లకు పులివెందులలోని మెడికల్ కాలేజీ వద్ద టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికల్లో దక్కిన అద్భుత విజయాన్ని పురస్కరించుకొని, పార్టీ పండుగ మహానాడు కార్యక్రమాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కడప ప్రాంతంలో భారీ ఎత్తున నిర్వహణ ఏర్పాట్లు పూర్తికాగా మూడవరోజు మహారధులు పాల్గొనే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులు అంతే ఉత్సాహంగా టిడిపి క్యాడర్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తరలి వెళ్లారు వాటిలో భాగంగానే రహదారులు కిటకిటలాడగా, కార్యకర్తల కోసం మార్గమధ్యంలో అనేక ఫుడ్ కౌంటర్లు, దారి పొడవునా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్ తో దాహార్తి ప్రయత్నం చేయగా పులివెందుల నుండి కడపకు వెళ్లే దారిలో స్థానిక మెడికల్ కాలేజీ వద్ద బీటెక్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి భోజన సౌకర్యాలను విజయవంతం చేయడంలో స్థానిక నాయకులు అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, తూగుట్ల మధు, తూగుట్ల రాజశేఖర్ మరియు ఇతర శ్రేణులు ఎంతో శ్రమించి కార్యక్రమ విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు



చక్రాయిపేట(**కదిలించే వార్త**) **మే 29:**దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను చక్రాయిపేట వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని స్థానిక గండి రోడ్డులోని మదర్ తెరిసా అనాధాశ్రమలో వృద్ధులకు భోజనము మరియు పండ్లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమము జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ బందలకుంట ఈశ్వర్ రెడ్డి మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి గండి పాలకమండలి సభ్యుడు రామాంజనేయరెడ్డి జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్సీపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## పులివెందుల పెద్దాయన వై.ఎస్. రాజారెడ్డి
### శతజయంతి ఉత్సవాలు




సింహాద్రిపురం(**కదిలించే వార్త**) **మే 29:** సింహాద్రిపురం మండల కేంద్రంలో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించి దివంగత వై.ఎస్. రాజారెడ్డి సేవల గురించి కొనియాడడం జరిగినది. పులివెందుల ప్రాంత పేద ప్రజల కోసం 1970 లోనే అధునాతన ఆసుపత్రిని నిర్మించి సేవలను అందించారని కొనియాడారు. అంతే కాకుండా పులివెందుల ప్రాంతంలో అందరూ విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో సింహాద్రిపురం లో వై.ఎస్.ఆర్.ఆర్.జూనియర్ కళాశాల, పులివెందుల లో వై.ఎస్.ఆర్.ఆర్.డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పి కొన్ని వేల మంది విద్యావంతులను తయారు చేయడంతో ఈ రోజు ఎంతోమంది ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం దివంగత వై.ఎస్. రాజారెడ్డి తన వంతు కృషి చేశారని తెలిపారు. అలాగే ఆయన వేసిన అడుగుల నుంచి ఇద్దరు ముఖ్య మంత్రులను ఈ రాష్ట్రానికి అందించిన ఘనత ఆయనది అని తెలిపడం జరిగినది. అభిమానులు, ప్రజల సమక్షం లో వై.ఎస్. రాజారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేకులు కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వై.ఎస్.ఆర్.సి.పీ. నాయకులు వెన్నపూస అరవింద నాథ రెడ్డి, బి.ఎన్.బ్రహ్మానంద రెడ్డి, కిశోర్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచులు ఆర్.శివారెడ్డి, బి. శివారెడ్డి, మహేశ్వర రెడ్డి, రామోహన్, ద్వారకనాథ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, ఎంపీటీసి లు బాబు రెడ్డి, ముల్లా జాఫర్, రాజబాబు, నాయకులు వి. సుదర్శన్ రెడ్డి, కృష్ణా రెడ్డి, మధురెడ్డి, రుషికేశవ రెడ్డి, చేన్నకేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్, కిశోర్ రెడ్డి, బాబురెడ్డి, మల్లికార్జున రెడ్డి, సి.కె.బాబు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా బషీర్, షబ్బీర్, గౌస్, గౌస్ పీర్, ముల్లా బిలాల్, ఎస్సీ నాయకులు గంగాధర్, ప్రసాద్, మహేష్, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కడప గడ్డ టీడీపీ అడ్డా ఇది జగన్ గడ్డ కాదు
### పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** కడపజిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది కడపజిల్లా ప్రజల చిరకాల వాంఛ కడప ఉక్కును పూర్తి చేస్తాం దానికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. ఈ మహానాడులో కడప ఉక్కు గురించి సీఎం చంద్రబాబు ప్రకటన చేస్తారు. రెడ్ బుక్ పేరుతో మేము ఎవరి మీద కక్షసాధింపు చర్యలు చెప్పట్టలేదు చట్టం ప్రకారం ఎవరు అయ్యితే తప్పు చేశారో వారు మాత్రమే జైలుకు పోతారని బిటెక్ రవి పేర్కొన్నారు ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే మహానాడుకు వైసీపీ పార్టీ క్లోజ్ అవుతుంది లిక్కర్ స్కాములో జైలుకు వెళ్లడం ఖాయం. నా పదవి విషయం సీఎం చంద్రబాబు చూసుకుంటారు ప్రస్తుతం నియోజకవర్గ ఇంచార్జ్ గా పులివెందుల ప్రజలకు ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఓబుళరెడ్డి నరసింహారెడ్డి నేత్రదానం-ఇద్దరు అంధుకు చూపు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** వేముల మండలం నారేపల్లి గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి నరసింహారెడ్డి (86 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారులు ఓబుళరెడ్డి, నరసింహా రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నరసమ్మ, భాగ్య లక్షుమ్మ, కోడళ్ళు నాగలక్షుమ్మ, గంగాదేవి, అల్లుడు నాగభూషణ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు తో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 709320 4537 లేదా 9966509364 లకు సమాచారం అందించి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు వచ్చి అంధ రహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



## వచ్చే మహానాడుకు వైసీపీ భూస్థాపితం
### మహానాడు బహిరంగ సభలో బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 29:** వచ్చే మహానాడుకు వైసీపీ భూస్థాపితం అవుతుంది మహానాడు బహిరంగ సభలో బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మామాట్లాడుతు రాయలసీమ గడ్డ టీడీపీ అడ్డా అని నిరూపితమైంది కడపజిల్లా ఉక్కు నిర్మాణం చేపడతాం, గత ఐదేళ్లు రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను జగన్ గాలికి వదిలేశాడు, రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే, ఆనాడు నందమూరి తారకరామారావు తెలుగు గంగ ద్వారా తమిళనాడుకు నీళ్లు ఇచ్చి తమిళ ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే, వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీ చేయడు గాలి జనార్ధన్ రెడ్డి లాగా



ఈయన కూడా డిస్ ఖ్వాలిఫై అవుతాడు లిక్కర్ కేసులో జగన్ వివేక హత్య కేసులో అవినాష్ జైలుకు వెళ్ళడం ఖాయం, వైస్సార్ జగన్ ఇద్దరు సిఎంలుగా పని చేసిన కూడా పులివెందులకు ఏమి చేయలేదు జలజీవన్ ను పూర్తి పులివెందుల ప్రజల దాహార్తిని తీర్చడం జరిగింది. ఐఎస్, ఐపీస్ అధికారులను వాడుకొని జైలుకు పంపించడం వైస్ ఫ్యామిలీతోనే సాధ్యం అయ్యింది. జగన్ ని నమ్ముకుంటే జైలే గతి అని అధికారులకు అర్థం అయ్యింది.పులివెందుల నియోజకవర్గ మహానాడులో తిర్మనాలను సీఎం చంద్రబాబు ఆమోదించారు.పులివెందులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహా నాడు కాదు మహా గోడు, సుత్తి నాడు
### పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి




వేంపల్లె (**కదిలించే వార్త**) **మే 29:** కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కాదు మహాగోడు, సుత్తినా నాడని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు సభలో సుత్తి తప్ప ప్రజల సమస్యలపై, హామీలపై చర్చించలేదన్నారు మహానాడు ను డబ్బా నాడుగా పెట్టి ఉంటే చాలా బాగుండేది అన్నారు. అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరిందన్నారు టిడిపి పేదల పార్టీ కాదు కోటీశ్వరుల పార్టీ అని తెలిసి పోయిందని చెప్పారు.టిడిపి అంటే తెలుగు దేశం పార్టీ కాదు తెలుగు దోపిడీ పార్టీ అన్నారు.ఎన్టీఆర్ నిర్వహించే మహానాడుకు ప్రస్తుత మహానాడుకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ గా ఫ్లాప్ అయ్యాయని తెలిపారు. పిల్లిని మార్జాలం, కుక్కను శునకం అన్నట్లు సూపర్ సిక్స్ ను ఆరు శాసనాలు అని పేరు మార్చి పెట్టారని ఎద్దేవా చేశారు మహానాడులో కార్యకర్తే అధినేత అని మొదటి శాసనమని ఒక ప్రక్క చెప్పుతుండగా మరో వైపు కడప ఎన్ టి ఆర్ సర్కిల్ లో చిప్పగిరి మీనాక్షి అనబడే టిడిపి దళిత మహిళా కార్యకర్త పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని నిరసనగా సెల్ టవర్ ఎక్కిందని చెప్పారు. ఇది మొదటి శాసనం పరిస్థితి అన్నారు. రెండవ శాసనం నెలకు రూ 3000 లు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదని తెలిపారు. మూడవ శాసనమైన సామాజిక న్యాయం కింద బిసి,ఎస్సీ, ఎస్టీ , ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. నాల్గోవ శాసనమైన 19- 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి మహిళకు ఆడ బిడ్డ నిధి క్రింద ప్రతి నెలా రూ 1500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వ లేదు అన్నారు. ఐదవ శాసనమైన అన్న దాత సుఖీ భవ పథకం కింద ఇప్పటివరకు పైసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఆరవ శాసనమైన పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేశాక విశ్వ ఖ్యాతి దేవుడెరుగు గాని రాష్ట్రంలోనే తెలుగు భాష, తెలుగు జాతి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఆరు శాసనాలు రాబోవు రోజుల్లో టిడిపికి మరణ శాసనాలు కావడం తథ్యమని చెప్పారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు



వేంపల్లె (**కదిలించే వార్త**) **మే 29:**దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రినైనా వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను వేంపల్లెలో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రాజీవ్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. గతంలో వైఎస్ రాజారెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవి శంకర్ గౌడ్, వైసిపి యువ నాయకులు సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు బి.ఎస్ షేక్షావలి, కటిక చంద్రశేఖర్, కమతం రాజా, భారతి, సల్మా, అసానయ్య, బ్రహ్మయ్య, నరసింహ గౌడ్, మునేష్, బాబా షరీఫ్ మటన్ బాబా, షామీర్ బాష, ముత్యాల రమేష్, కటిక నాగేంద్ర బ్రహ్మయ్య తో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ ఘాట్ కు నివాళులర్పించిన షర్మిలా



వేంపల్లె (**కదిలించే వార్త**) **మే 29:** మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి కాంగ్రెస్ పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పులివెందుల పర్యటనకు విచ్చేసిన పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేశారు. అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్దకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి వెళ్లారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి పుష్ప గుచ్ఛం పెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి కూడ పూలమాలలు వేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ నాయకులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. షర్మిలా రెడ్డి వెంట జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ సమన్వయ కర్త ఇర్ఫాన్ బాషా, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డీ, వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, బాలం సుబ్బరాయుడుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నగలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసిన ఆత్మకూరు పోలీసులు
### పోలీసులను అభినందించిన ఏసిపి ,సిఐ



ఆత్మకూర్ (**కదిలించే వార్త**) **మే 29:** గుట్టుచప్పుడు కాకుండా.. చోరీలు చేసి జల్సాలు చేస్తున్న నిందితుని అరెస్టు చేసిన పోలీసులు. గురువారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామంలో చీకటి పద్మ ఇంట్లో రాత్రి సమయంలో రెండు కిలోల వెండి ఆభరణాలు, 8 గ్రాముల బంగారంను గుట్టు చప్పుడు కాకుండా చోరీకి పాల్పడ్డాడు. ఈనెల 25న బాధితుల ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం డాగ్స్ స్క్వాట్స్ తో సంఘటన స్థలానికి చేరుకొనిఆధారాలు సేకరించారు.అనంతరం పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను నియమించి నేరం జరిగిన రోజు నుండి అధునాతనమైన టెక్నాలజీ ఉపయోగించి అలాగే పాత నేరస్తులను విచారించడంతో గుట్టు రట్టయింది. పెద్దాపూర్ గ్రామానికి చెందిన నాగనబోయిన శివరాజ్ అనే యువకుడు అర్ధరాత్రి ఇంట్లో తలుపులు తీసి బీరువాలోని ఐదు గ్రాముల కమ్మలు, 2.5 గ్రాముల మాటీలు, ఒక గ్రాము రింగు, 50 తులాల వెండి కడియాలు, మరో 50 తులాల జత కాళ్ల కడియాలు, 30 తులాల పోలా డుకలు, 20 తులాల కాళ్ల పట్టీలు, 10 తులాల కాళ్ల పట్టీలు 10 తులాల వెండి గొలుసు 30 తులాల వెండి వస్తువులు మొత్తం రెండు కేజీల పైచిలుకు వెండి ఆభరణాలను స్వాధీనము చేసుకొని నిందితుని అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. నేరస్థుడు గతంలో కూడా పలు నేరాల కు పాల్పడ్డట్లు తెలిపారు. దొంగతనం చేదించడంలో కీలక పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కే శ్రీనివాస్, కానిస్టేబుల్స్ పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఆత్మకూర్ సిఐ సంతోష్ అభినందించారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు



చక్రాయిపేట.(**కదిలించే వార్త**) **మే 29:**దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను చక్రాయిపేట వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని స్థానిక గండి రోడ్డులోని మదర్ తెరిసా అనాధాశ్రమలో వృద్ధులకు భోజనము మరియు పండ్లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమము జిల్లా వైసీపీ జనరల్ సెక్రెటరీ బందలకుంట ఈశ్వర్ రెడ్డి మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి గండి పాలకమండలి సభ్యుడు రామాంజనేయరెడ్డి జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్సీపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## రోడ్లపైనే జ్యూస్ డబ్బాలు పట్టించుకోని పోలీసులు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



వేంపల్లి (కదిలించే వార్త) మే 29: వేంపల్లి లోని ప్రధాన రహదారిలో జ్యూస్ డబ్బాలో పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు దీంతో వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులతో అల్లాడుతున్నారు రోడ్లపైనే జ్యూస్ డబ్బాలు కూరగాయలు వ్యాపారాలు చేస్తున్నప్పటికీ పోలీస్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు గత ప్రభుత్వం ట్రాఫిక్ ఇబ్బందులు చూసి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అయితే ప్రభుత్వం మారడంతో రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోయాయి డ్రైనేజ్ కాలువలు పూర్తయినప్పటికీ రోడ్డు పనులు జరగకపోవడంతో ప్రధాన రహదారిలో వ్యాపారాలు చేస్తున్న దుకాణదారులు ఇతరులకు ముడుపులు ఇవ్వడంతో కొందరు జ్యూస్ డబ్బాలు కూరగాయల అంగళ్లను రోడ్లపైనే టెంట్లు వేసి పెట్టడం జరిగింది ఈ విషయాన్ని అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం తో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయం రోడ్లపైనే కురగాయల షాపులు జ్యూస్ డబ్బాల్లో పెట్టిన విషయాన్ని రోడ్డు భవనాల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పులివెందుల రోడ్డు భవనాల శాఖ ఈఈ వచ్చి ప్రధాన రహదారిలో రోడ్లపైనే దుకాణాలు పెట్టిన వ్యాపారస్తులకు దుకాణాలు తొలగించాలని ఆదేశించారు అయినప్పటికీ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా రోడ్లపై దుకాణాలు పెట్టి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు లెక్క చేయక పోవడంతో పాటు దుకాణాలను తొలగించలేదు షాపు దేవస్థానం చెందిన వాణిజ్య గదిలో ఉన్న వ్యాపారస్తులు రోడ్లపై దుకాణాలు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వడంతో వారి మద్దతుతో అధికారులు చెప్పిన రోడ్లపై ఉన్న దుకాణాలు తొలగించలేదని పలువురు ఆరోపిస్తున్నారు దుకాణాలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు పోలీస్ శాఖ కూడా ప్రధాన రహదారి పైన డ్రైనేజ్ కు బయట వ్యాపారం చేస్తున్న వాటిని పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు మరోపక్క తోపడు దుకాణాలు కూడా తోపాడ బండ్లు కూడా ఎక్కడ పడితే అక్కడ పెట్టి వ్యాపారం చేస్తుండంతో దుకాణాలకు వచ్చిన వారు తమ వాహనాలను రోడ్లపైనే పెట్టడంతో అటు ఇటు వెళ్లే పెద్దపెద్ద వాహనాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నాయి వాహనాలు గంటలు గంటలు రోడ్లమీద నిలిచిపోవడంతో ప్రయాణికులు కూడా ఇబ్బందులు గురవుతున్నారు. ప్రధాన రహదారిలో దుకాణాలు పెట్టి ఇతరులకు బాదుగ ఇస్తున్నామని వ్యాపారస్తులు అంటున్నారు



## వై.ఎస్. రాజా రెడ్డి ప్రజాసేవకు నిలువెత్తు ప్రతిరూపం

### పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి..



కడప (కదిలించే వార్త) మే 29: పులివెందుల రాజా రెడ్డి ఘాట్ వద్ద, స్వర్గీయ వై.ఎస్. రాజా రెడ్డి శత జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాజా రెడ్డి సేవలను స్మరించుకున్నారు."రాజా రెడ్డి ధైర్యానికి, సాహసానికి, పట్టుదలకి మోడల్. ఆయన ప్రోత్సాహమే డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డిని ప్రజా నాయకుడిగా తీర్చిదిద్దిందన్నారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మహానాయకుడిగా ఎదగడానికి బీజం వేయించినవారు రాజా రెడ్డి గారే. ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథం ఆయనకుండేది. ఆయన జీవితం కాంగ్రెస్ పార్టీకి స్ఫూర్తి" అని అన్నారు. శత జయంతి కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గౌస్ పీర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ కుమార్, మండల అధ్యక్షులు: రామాంజనేయ రెడ్డి(చక్రాయపేట), రామకృష్ణ (వేంపల్లి), అనిల్ కుమార్ రెడ్డి(పులివెందుల), వెంకటేష్ (వేముల) మహబూబ్ బాషా(పెండ్లిమర్రి), శ్రీనివాసులు రెడ్డి , సుబ్బరాయుడు, పాలగిరి శివ, హరిప్రసాద్, బద్రి ,స్థానిక నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్



కడప(కదిలించే వార్త) మే 29: వైఎస్ఆర్ జిల్లా కడపలోని జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు రాంప్ ద్వారా ఉద్యమ్ నమోదు పై శిక్షణా కార్యక్రమం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో గురువారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల చట్టబద్ధత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నమోదు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో జిల్లాలోని యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వారికి నమోదు ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన సూచనలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు శైలజ, పవన్ కుమార్ పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.



## మహానాడులో సీఎం చంద్రబాబుని కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి



కడప, (కదిలించే వార్త) మే 29: కడపలో జరిగిన సింహ గర్జన బహిరంగ సభలో వేదికపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ని కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి

## కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు సభకు పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో ర్యాలీగా తరలిన జనం



కడప (కదిలించే వార్త) మే 29: 1వ డివిజన్ పాతకడప టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు మూడవరోజు మహానాడు సభకు పెద్ద ఎత్తున జన సమీకరణతో బయలుదేరడం జరిగిందని 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి చైతన్య తెలిపారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు పాత కడప మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో పసుపు పండగ మహానాడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ను ఒప్పించి కడపలో ఇంత బ్రహ్మాండంగా మూడు రోజుల పసుపు పండుగ ను శ్రీనివాస్ రెడ్డి, మాధవి రెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడ కనివిని ఎరుగని రీతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడంతో వారికి మేమంతా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ టిడిపి నాయకులు ఎద్దుల శంకర్, సుదర్శన్ రెడ్డి, మోడమీద పల్లె సురేష్ రెడ్డి, నానాపల్లి నారాయణరెడ్డి, ఒకటి, రెండు డివిజన్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు

### కడప జిల్లా బలిజ సంక్షేమ సంఘం



కడప (కదిలించే వార్త) మే 29: కడప నగరంలో జరుగు మహానాడు నందు రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గండికోట టూరిజం పై స్పెషల్ ఫోకస్ లో భాగంగా అఖండ భారతదేశ గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల వారి వంద అడుగుల భారీ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం రాయలు ఏలిన సీమ రాయలసీమ నందు గల గండికోటలో విగ్రహ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకం శ్రీకృష్ణదేవరాయల వారిని ఆదర్శంగా తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కడప జిల్లా బలిజ సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గురువారం వారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సగినాల శ్రీనివాసులు కార్యదర్శి మాదరాసు రెడ్డయ్య, సింగారయ్య, శ్రీను బిల్డర్, రామకృష్ణ,జయరాఘవలక్షుమయ్య, వరాలు, రెడ్డమ్మ, అమరావతి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నది పుష్కర జలం తో బాబాకు అభిషేకం



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 29: ఈ నెల 15వ తారీకు నుండి 26వ తారీకు వరకు సరస్వతి నది పుష్కరాలు జరిగిన విషయము విదితమే. ఇందులో భాగంగా సాయి ట్రస్ట్ వారు సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని బాబా భక్తులందరూ కలసి సరస్వతి పుష్కరాల సందర్భంగా తెలంగాణా రాష్ట్రము జయశంకర్ భూపాలం పల్లి జిల్లా లోని మహాదేవ పురం మండలం కాళేశ్వరం నుండి తీసుకొచ్చిన జలంతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దినం గురువారం ఆ పుష్కరాల జలంతో అనంతపురం లోని తపోవనంలో గల శివశక్తి సాయి బాబా దేవాలయం లో బాబా కు అభిషేకం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి ఈ కార్యక్రమం మొదలైంది ఉదయం విష్ణు సహస్రనామ పారాయణం, బాబాకు మరియు మహా శివునికి రుద్రాభిషేకం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. మూలా విరాట్ కు పుష్కర నీటితో ఉదయం 5 గంటల నుండి 7:30 వరకు అభిషేకం నిర్వహించగా అనంతరం బాబా అలంకారం పూర్తిచేసి ఉత్సవ విగ్రహానికి 7:30 నుండి 11 గంటల వరకు అభిషేకాన్ని నిర్వహించారు. అదేవిధంగా కాశి లింగానికి కూడా మహా రుద్రాభిషేకం, విజయ దుర్గ అమ్మవారికి కూడా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్, దేవాయల కమిటీ శ్రీరాములు, దేవేంద్రనాథ్, కోదండ రామ భక్త బృందం, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ ఆధ్వర్యంలో మహానాడు సభకు పెద్ద ఎత్తున తరలిన జనం



కడప (కదిలించే వార్త) మే 29: 9వ డివిజన్ శంకరాపురం బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడవరోజు మహానాడు సభకు పెద్ద ఎత్తున బస్సులతో జన సమీకరణ బయలుదేరడం జరిగిందని 9వ డివిజన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన నాయకులు మాట్లాడుతూ కడప జిల్లాలో కూటమి ప్రభుత్వం మహానాడు ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను ఒప్పించి కడపలో ఇంత బ్రహ్మాండంగా మహానాడు సభను శ్రీనివాస్ రెడ్డి, మాధవి రెడ్డి ల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడంతో వారికి మేమంతా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్లో కూటమి నాయకులు పెరుగు శ్రీను, అమిర్ భాష, బంగారం సుబ్బయ్య, గౌరీ శంకర్, బాలయ్య, గంగాధర్, కృష్ణారెడ్డి, చలపతి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలి.

### జి ఓ నెంబర్ 77 రద్దు చేయాలి.

### రాష్ట్ర కమిటీ డిమాడ్



కడప (కదిలించే వార్త) మే 29: కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టే విధంగా చట్టాన్ని అమలు చేయాలనీ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కడప నగరంలోని ఆర్ ఎస్ పి కార్యాలయంలో పిఎస్సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కడపలో ఏర్పాటు చేసిన తెలుగు దేశం మహానాడులో విద్యారంఘం, నిరుద్యోగ సమస్యలపై చర్చించక పోవడం అన్యాయం అన్నారు. ప్రధానంగా గత విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు. అలాగే డిగ్రీలో ఆన్లైన్ అడ్మిషన్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజులు నియంత్రించి పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు అక్రమ అడ్మిషన్లు అధిక ఫీజులు అరికట్టడంలో గోరంగా విఫలమయ్యారని భవిష్యత్తులో విద్యాశాఖ అధికారుల యొక్క నిర్లక్ష్యానికి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల్లో దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపి కేశవ నరసింహ గౌతమ్ మహేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ అన్వర్ ను పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ్ జ్యోతి, గౌస్ పీర్



కడప (కదిలించే వార్త) మే 29: కడపలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ కు అనారోగ్యం కారణంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యం బాగు పడుతుందని ధైర్యం చెప్పారు.

## ఇదీ నారా వారి అభివృద్ధి చరిత్ర..

### జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



కడప,(కదిలించే వార్త) మే 29: కడప : రాష్ట్రంలో పది నెలల కాలంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు చేపట్టారని, ఇదీ నారా వారి అభివృద్ధి చరిత్ర అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. కడపలో మహానాడులో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి సవిత మాట్లాడారు. ఫ్యాక్షనిజంతో అట్టుడికిపోతున్న కడపలో అభివృద్ధి చేపట్టారని, రాయలసీమను సస్యశ్యామల చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ మేరకు పెన్షన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కేవలం పది నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధిని సీఎం చంద్రబాబు చేసి చూపించారని, నారా వారి చరిత్ర సత్తా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.



### జగన్ వి పిచ్చి కూతలు



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ రెడ్డి పిచ్చి కూతలు కూస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని మూసివేసే సమయం వచ్చిందని, చివరికి కడపలో కూడా తన పని అయిపోయిందనే విషయం జగన్ రెడ్డికి అర్థమైందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా జగన్ రెడ్డీ..? అని మంత్రి సవిత నిలదీశారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి :

### విద్యార్థి సంఘాల డిమాండ్



కడప (కదిలించే వార్త) మే 29: జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు దోపిడీని అరికట్టాలని, వెంటనే జిల్లాల్లో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ శంషుద్దీన్ గారికి విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, పి.ఎస్.యూ అధ్యక్ష కార్యదర్శి లు సుబ్బరాయుడు, నరేంద్ర వై.ఎస్.ఆర్.యూ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, పి.అర్.ఎస్.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్ర, లు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు నియంత్రణ చట్టం అమలు నోచుకోకపోవడం వల్ల జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులతోపిడిని కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ నిషేధిత పేర్లతో ప్రచారం చేస్తూ, అక్రమ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. పాఠశాలలకు ముందు వెనుక ఇంటర్నేషనల్, ఒలంపియాడ్, టెక్నో, ఈ టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్, పబ్లిక్ వంటి పేర్లతో బహిరంగంగా ఫ్లెక్సీలు వేసుకొని ప్రచారం నిర్వహిస్తూ వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ వంటి వస్తువులు అమ్మకూడదని నిబంధనలు చెబుతున్న కూడా అవేమీ తమకు పట్టవు అన్నట్లు కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక రేట్లకు విక్రయిస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు అమ్ముడు పోయి వాటికి వత్తాసు పలుకుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, పి.ఎస్.యు జిల్లా కార్యదర్శి గోపి, వైయస్సార్.ఎస్.యూ నగర అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉంది


### కడప మేయర్ సురేష్ బాబు



కడప (కదిలించే వార్త) మే 29: న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉంది ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని కడప మేయర్ సురేష్ బాబు అన్నారు గురువారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి కుట్ర పూర్వకంగా చేసిన కుట్రలు బట్టబయలు అయ్యాయన్నారు. న్యాయస్థానం సరైన తీర్పు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని గట్టిగా చెప్పారు.కడప అభివృద్ధికి మేయర్ గా ఎంతో కృషి చేశానాన్నారు. ఎమ్మెల్యే చేసిన కుయుక్తులు ఏవీ ఫలించలేదన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని నా నమ్మకం అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ మేయర్ ను కలిసి స్వీట్స్ తినిపించి అందరికీ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వైసీపీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేయర్ సురేష్ బాబు ను ఘనంగా సన్మానించిన

### వైసిపి సీనియర్ నాయకులు జయచంద్ర రెడ్డి



కడప (కదిలించే వార్త) మే 29: కడప మేయర్ సురేష్ బాబు పై మున్సిపల్ శాఖ ఇచ్చిన అర్హత ఆదేశాలపై హైకోర్టు స్టే విధించడంతో మేయర్ సురేష్ బాబును వైసిపి సీనియర్ నాయకులు జయ చంద్ర రెడ్డి పూలమాలవేసి చాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ పంచి సంబరాలు జరుపుకున్నారు

## యోగాంధ్రలో నగరపాలక సంస్థ





అనంతపురం, నగరపాలక సంస్థ, (కదిలించే వార్త) మే 29: నగర ప్రజలు అందరు ఈ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతపురము నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురము కార్పోరేషన్ కార్యాలయం ముంధర యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భుముగా నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆరోగ్యమే మహాభాగ్యం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. మన దేశ రాష్ట్ర ప్రజలందరూ మన శరీరాన్ని ఫిట్నెస్ తెచ్చుకోవాలని మన శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటూ మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకో గల మనో ధైర్యం సంకల్పం ఇలాంటి యోగాలతోనే సాధ్యమవుతాదని ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం అరగంటసేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఎలాంటి విష జ్వారా నయిన రానివ్వకుండా నగరాన్ని శుభ్రముగా ఉంచుతూ ప్రజలందరి కోసం తమ ప్రాణాలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు నగరపాలక సంస్థ మున్సిపల్ పారిశుద్య, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామని ప్రజలందరి ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రానికి నిర్వహించుటకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వారికి అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా తోడ్పడిన వివేకానంద యోగ కేంద్ర, యోగాసన స్టోర్స్ అసోసియేషన్, యోగ కార్యక్రమంలో పాల్గొన్న పిడి డి.డబ్ల్యు.ఎం.ఏ సలీం భాష డి.ఎం అండ్ హెచ్.ఓ ఈ.వీ దేవి కి ప్రజలందరికీ ధన్యవాదములు తెలియజేసుకుంటూ నగరపాలక సంస్థ ఎల్లవేళలా ప్రజలందరి కోసమే ఉంటుందని తెలియజేయడం జరిగినది.



# సీమ గడ్డ టిడిపి శాశ్వత విజయానికి చిరునామా

**రాయలసీమ సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి**

**మహానాడు లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**



పులివెందుల (**కదిలించే వార్త) మే 29:** సీమ గడ్డ తెలుగుదేశం పార్టీ శాశ్వత విజయానికి చిరునామా అని, 1983 ఎన్టీఆర్ హయాంలో రాయలసీమ సముద్రాభివృద్ధికి అడుగులు పడగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాయలసీమ సమగ్ర అభివృద్ధి పరిపూర్ణం కాబోతోందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కడప పరిధిలో ఏర్పాటు చేసినటువంటి మహానాడు కార్యక్రమంలో రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 1983 కి ముందు కక్షలు కార్పన్యాలతో తినడానికి తిండి లేక తాగడానికి నీరు లేక ఉపాధి కోసం వలస వెళుతున్న రాయలసీమ ప్రజలకి ఆనాడు అన్న ఎన్టీఆర్ నేనున్నానంటూ తన పాలన ద్వారా భరోసా కల్పించగా నాటి నుండి నేటి వరకు అన్న ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులను ప్రారంభించి రాయలసీమ ప్రజలకు నీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు, కుప్పం కంటే పులివెందుల కే ప్రాధాన్యతనిస్తూ తాగునీరు అందించిన ఘనత చంద్రబాబుదేనని, ఐదు సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పులివెందుల ప్రాంతానికి అదనంగా ఒక ఎకరాకు కూడా నీరందించిన పాపాన పోలేదని, జగన్మోహన్ రెడ్డిని తన చెల్లి, తల్లి మరియు చర్లపల్లి జైల్ మేట్ అయినటువంటి విజయసాయిరెడ్డి కూడా నమ్మడం లేదని, రాయలసీమ గడ్డపై రాయలసీమ డిక్లరేషన్ కోసం నారా లోకేష్ మేధావులు, రైతులు మరియు సంఘాలతో చర్చించడం జరిగిందని, పాదయాత్ర సందర్భంగా రాయలసీమ ప్రజల కష్టాలను కళ్లారా చూడడం జరిగిందని కచ్చితంగా రానున్న నాలుగు సంవత్సరాలలో రాయలసీమ సమగ్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని అదేవిధంగా చక్రాయపేట మండలంలో గత ప్రభుత్వం ప్రారంభించి ఆపేసిన కావేటి వాగు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నారా లోకేష్ గారు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# దేవరలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, (**కదిలించే వార్త) మే 29:** జమ్మలమడుగు నియోజవర్గం మైలవరం మండలం నవాబుపేట గ్రామము లో పెద్దమ్మతల్లి దేవర ఆహ్వాన మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని శీలం దివాకర్ రెడ్డి వారు ఇచ్చిన విందును మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి స్వీకరించడం జరిగినది.

# నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ స్థాయిలో జరగబోవు యోగా ఛాంపియన్ కాంపిటీషన్స్ కార్యక్రమం




అనంతపురం, నగరపాలక సంస్థ, (**కదిలించే వార్త) మే 29:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ స్థాయిలో జరగబోవు యోగా ఛాంపియన్ కాంపిటీషన్స్ కార్యక్రమం 29.05.2025 నుండి 30.05.2025 వరకు నిర్వహించెదరు ' అందులో భాగంగా వయస్సుల వారిగా మూడు విభాగాలుగా కేటాయించినారు, వాటి వివరాలు, 6 రకముల యోగాల మీద కాంపిటీషన్ జరుగును. వాటి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

జూనియర్ విభాగము -10 సం౹౹ల నుండి 18 సం? కలిగిన వారికి

1. గరుడాసనం 2. గర్భాసన 3. చక్రాసన 4. అకర్నధనురాసన 5. బకాశన 6. హలాసన

యవ్వన విభాగము: 19 సం౹౹ల నుండి 35 సం? కలిగిన వారికి

1. గరుడాసన 2. పర్స్వకోనాసన 3. పశ్చిమోత్తనాసన 4. మత్స్యసన 5. మత్స్యేంద్రాసన 6. హాలాసన

సీనియర్ విభాగము: 35 సం? పై బడిన వారికి

1. గరుడాసన 2. అర్ధబద్ధపద్మపశ్చిమోత్తనాసన 3. మత్స్యంద్రాసన 4. బద్ధపద్మాసన 5. హలాసన 6. చక్రాసన

పై తెలిపిన విధంగా జూనియర్ , యవ్వన మరియు సీనియర్ విభాగాలకు సంబంధించి యోగాంధ్ర 2025 యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరు

# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

**- : నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ**

**-డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి,**



అనంతపురం, (**కదిలించే వార్త) మే 29:** అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, - ?డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం



తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం గంట సేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మెప్మా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్



అనంతపురం, (**కదిలించే వార్త) మే 29:** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం మెప్మా శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ ను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నిర్వహించారు. ముందుగా మెప్మా శాఖకు సంబంధించిన ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరగగా, మెప్మా పిడి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థలో జిల్లాలోని గ్రంథాలయ సిబ్బంది యొక్క సాధారణ బదిలీల విషయమై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. లైబ్రేరియన్ గ్రేడ్ 3, రికార్డ్ అసిస్టెంట్, కార్యాలయ సహాయకుల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ ను జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అమ్మకపు దుకాణాదారులపై రైడ్ లు ఫైన్ లు

అనంతపురం, నగరపాలక సంస్థ, (**కదిలించే వార్త) మే 29:** అనంతపురం నగరపాలక సంస్థ వినూత్న రీతిలో ప్లాస్టిక్ అమ్మకపు దుకాణాదారుల పై రైడ్ లు నిర్వహించడం జరిగినది. దీనికోసం అనంతపురం నగరపాలక సంస్థలోని అధికారులు 11 బృందాలుగా ఏర్పడి, ప్రతీ బృందానికి ఒక గెజిటెడ్ ఆఫీసర్ ఉండేలా ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గెజిటెడ్ ఆఫీసర్ ఉండడం వలన దుకాణాదారులపై ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం విధించిన రుసుము చెల్లించనట్లయితే గెజిటెడ్ ఆఫీసర్ యొక్క సంతకము, నోటీసు, రసీదు ఈ మూడూ కలిపి అటుపోలీస్ వారికీ కానీ,ఇటు కోర్ట్ ద్వార కానీ సమన్లుజారీచేసే అవకాశం ఉండే విధంగా వ్యూహాత్మకంగా అనంతపురం నగరపాలక సంస్థ వ్యవహరించింది. గతంలో ఒకచోట రైడ్ చేసినట్లయితే వెంటనే మిగిలిన దుకాణదారులంతా అప్రమత్తమై సదరు షాపులు మూసివేయడం గాని లేదా సింగల్ యూస్ ప్లాస్టిక్ లేకుండా గాని చూసుకునేవాళ్లు ఇప్పుడు మాత్రం దీనికి భిన్నంగా నగరపాలక సంస్థ ఒకేసారి, ఒకే సమయంలో, ఒకేసారి హోల్సేల్ షాప్ లన్నిటిమీద దాడులు నిర్వహించడం గమనార్హం. ఈ బృందాలు చిట్ట చివరి నిమిషము వరకు కూడా ఏ షాప్ కి రైడ్ కి వెళ్తున్నాము ఏ దుకాణానికి వెళ్తున్నామనే సంగతి తెలియకుండా కమిషనర్ జాగ్రత్త పడ్డారు. 11 బృందాల్లో ఒక గెజిటెడ్ ఆఫీసర్ కానీ, డిఈ గాని, టిపిఓ గాని ఉండేలా చూసుకొని ప్రతి బృందంలో కూడా ఇద్దరు శానిటేషన్ సెక్రటరీలు, ఇద్దరు అమెనిటీస్ సెక్రటరీలు , ప్లానింగ్ సెక్రటరీలు ఉండేలాగా టీమును సిద్ధం చేశారు. అదేవిధంగా రసీదు పుస్తకాలు తీసుకోవడం అదే సమయంలో ఒక్కొక్క బృందానికి ఒక్కొక్క ట్రాక్టర్ని, ఒక సానిటరీ ఇన్స్పెక్టర్ కూడా ట్యాగ్ చేయడం గమనార్హం. ఈ ఇన్స్పెక్టర్లకు కూడా ఏ దుకాణదారు దగ్గరికి తన వెహికల్ ని తీసుకెళుతున్నారు అన్న విషయం తెలియకుండా ఒక్కరిని టవర్ క్లాక్ దగ్గర, మరొకరిని బస్టాండ్ వద్ద, మరికొందరిని గుత్తి రోడ్డు దగ్గర ఇలా ట్రాక్టర్లు ఆపుకోవడం జరిగింది. ఈ ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో ఈ బృందాలన్నీ నగరపాలక సంస్థ నుంచి వారు రైడు చేయబోతున్న దుకాణదారు పేరు తీసుకొని ఆ దుకాణానికి 11 గంటల 40 నిమిషాలకు చేరుకోవడం జరిగింది. 11 బృందాలు కూడా ఒకే సమయంలో అనగా 11:40 నిమిషాల సమయంలో ఈ దాడులు నిర్వర్తించారు కేవలం ఒక గంట వ్యవధిలో సుమారు 9 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల్ని ఐదు ట్రాక్టర్ల నిండుగా సేకరించి నగరపాలక సంస్థ గోడౌన్లో దీన్ని సీజ్ చేయడం జరిగింది.ఈ 11 షాపుల నుంచి 2,45,500 రూపాయల రుసుముని వసూలు చేయడం జరిగింది. ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారము ఈ దాడులు చేయడం జరిగింది. ఈ సందర్భంలో తిలక్ రోడ్డు, గాంధీ బజారు, రాజు రోడ్లు లోని హోల్ సేల్ షాపులు మహాదేవ్ ట్రేడర్స్, భవాని ప్లాస్టిక్స్, మహావీర్ ప్లాస్టిక్స్ మహాలక్ష్మి ప్లాస్టిక్స్ భావాన్ని జనరల్ స్టోర్స్, రేఖ ట్రేడింగ్ కంపెనీ, చాముండి పాలిమర్స్, కేసర ప్లాస్టిక్స్, ఎస్వీఎస్ ఇండస్ట్రీస్, గంగా ట్రేడింగ్ మొదలగు 11 హోల్ సేల్ దుకాణాదారుల పైన ఈ రైడ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఒక షాపు





యజమాని ఈ రైట్స్ నుంచి దారి మళ్లించేందుకు నగపాలక సంస్థ సిబ్బంది పైన ఆరోపణలు చేయడం జరిగింది, షాపులో ఆడవారు ఉన్నారు, అయిన దుకాణంపై దాడి చేసారు, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులకు ఆటంకం కలిగించిన ఆ షాప్ యజమానిపై ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ నందు పురపాలక సంఘం సిబ్బంది





ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం జరిగింది. ఈసారి నగరపాలక సంస్థ ప్లాస్టిక్ అమ్మకం దారుల పైన కఠినంగా వ్యవహరించిందని చెప్పాలి. వ్యూహాత్మకమైన ప్రణాళికతోటి తూతూ మంత్రంగా కాకుండా కచ్చితంగా ఫలితం వచ్చే దిశగా నగరపాలక సంస్థ ప్రయత్నం చేసిందని చెప్పక తప్పదు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదే విధంగా పట్టణంలో నెలకొన్న పారిశుధ్యానికి సంబంధించిన ఇబ్బందులు, అలాగే పట్టణ కాలువ ల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజారోగ్యం దృష్ట్యా ఈ దాడులు నిర్వర్తించినట్లు చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఈ దాడులు ఇకపైన కూడా కొనసాగుతాయని అమ్మకూడని ప్లాస్టిక్ ని షాపు ఓనర్స్ అమ్మినట్లయితే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, రెండోసారి పట్టుబడినట్లయితే 50 వేల రూపాయలు రుసుముతోపాటు షాపును కూడా క్లోజ్ చేయించడానికి కోర్టులకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఇది ఏ ఒక్క వ్యాపారస్తుడు గాని, దుకాణదారులు గాని ఇబ్బంది పెట్టే కార్యక్రమం కాదు, కేవలం ప్లాస్టిక్ వినియోగం వలన ప్లాస్టిక్ ని అమ్మడం వలన ప్రజలు దాన్ని వినియోగించి డ్రైన్స్ అన్ని చౌక్ అయిపోయి అనంతపురం పట్టణంలో ప్రజల ఆరోగ్యం గానీ అదే విధంగా డ్రైనేజ్ సిస్టం పూర్తిగా దెబ్బతిన్న క్రమంలో ఈ దాడులను నిర్వర్తించామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు కూడా ప్రత్యామ్నాయ పద్ధతులు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం ఏదైతే ఉందో గుడ్డ సంచులు, గాని జ్యూట్, క్లాత్ బాక్స్ గాని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ప్లాస్టిక్ సేల్ చేస్తున్న దుకాణదారులందరూ కూడా ఖచ్చితంగా ప్లాస్టిక్ కి ఆల్టర్నేటివ్స్ పెట్టి వాటిని అమ్మకాలు కొనసాగించేలాగా చేయమని ఇంతకు పూర్వమే వారికి మీటింగ్లు పెట్టి మరి చెప్పడం జరిగిందని, అంతేకాకుండా ప్రజలకు దుకాణదారులకు బహిరంగ నోటీసులు జారీ చేయడం జరిగిందని పట్టణంలో ఉన్న 56 ప్లాస్టిక్ విక్రయదారుల కు ఒక్కొక్కరికి వ్యక్తిగతమైన నోటీసులు కూడా పంపించడం జరిగింది అని చెప్పారు. అన్ని పద్ధతులు అన్ని అవగాహన కార్యక్రమాలు పూర్తి చేసిన పిదప మాత్రమే ఈ ప్లాస్టిక్ అమ్మకపు దారులు పైన రైడ్స్ చేయడం జరిగిందని చెప్పారు, పట్టణంలో ఉన్న 56 షాపులు వాళ్ళు దయచేసి దీనిని గమనించి ఇకపైన ప్రజారోగ్యం పెంపొందించేలాగా చర్యలు తీసుకోమని ఆయన కోరారు ఈ 11 హోల్సేల్ షాప్స్ పైన రైడ్స్ చేస్తున్న క్రమంలో ఎక్కడ నుంచి కూడా ఇటు కమిషనర్ కి, గాని జిల్లా అడ్మినిస్ట్రేషన్కి కానీ, ఏ పార్టీ నుండి గాని, రాజకీయ నేతల నుంచి ఎటువంటి వొత్తిడి లేకపోవడం గమనార్హం. దీని అర్థం ఏంటంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంబంధించి నిషేధించే అంశాల్లో రాజకీయ నాయకులు కూడా ఈ అంశానికి బాగా మద్దతు చేస్తూ ముందుకు వస్తున్నారు అన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది.

# ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వం

**సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువు దోపిడి**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్**

**ఇది 'మహానాడా' లేక 'దగానాడా'**

**ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వం**

**- అధికారం ఉంది కదా అని.. అక్రమ కేసులు పెట్టడం సరికాదు**

**- అభివృద్ధిని మరిచిన కూటమి ప్రభుత్వం**

**- ప్రత్యేక హెలికాప్టర్లలో కూటమి ప్రభుత్వం టూర్లు**

**- ఒకరేమో టీ తాగేందుకు ఢిల్లీ వెళితే.. మరొకరు విందు చేసేందుకు ఢిల్లీ వెళ్తున్నారు..**

**- సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువు దోపిడి**

**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్**





అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) మే 29:** తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారం చేతిలో ఉంది కదా అని వైసీపీ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేయడం సరికాదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ ధ్వజమెత్తారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మీసాల రంగన్న, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లయ్యలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే రెండు మూడు నెలలు మంచి ప్రభుత్వం అంటూ కాలయాపన చేశారు. విజయవాడ వరదల కారణంగా మరో రెండు నెలల పాటు కాలం గడిపారు.. ప్రజలు తిరుగుబాటు మొదలవుతుంది అన్న సందర్భంలోనే ప్రజల మనసు డైవర్ట్ చేసేందుకు తిరుమల వెంకటేశ్వరుని సైతం లడ్డులో కల్తీ జరిగిందని రాజకీయ పబ్బం గడిపారని విరుచుకుబడ్డారు. మరో రెండు నెలలపాటు అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు, మంత్రులు నాటకాలు వేస్తూ ప్రతిపక్ష పార్టీ పై కక్ష సాధింపు చర్యగా వెకిలి చేష్టలు చేస్తూ కాలం గడిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కాఫీ తాగి రావడానికి చంద్రబాబు స్పెషల్ ఫ్లైట్లో ఢిల్లీ వెళుతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ బీజేపీ జెండా, అజెండాను మోస్తున్నారని జోష్యం చెప్పారు. రెడ్ బుక్ స్టార్ లోకేష్ ప్రధానితో విందు చేసి వస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలు మొక్కుబడిగా ఉన్నాయే తప్ప రాష్ట్రానికి ఏమాత్రం నిధులు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జండా మోస్తున్న పవన్ కళ్యాణ్ పర్యటనల పేరుతో కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాల్లో పర్యటిస్తూ అభివృద్ధిని మరిచారని తెలిపారు. వైయస్సార్ జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడులో ఏ ఒక్క ఎమ్మెల్యే గాని, మంత్రులు గాని, టీడీపీ నాయకులు గాని అభివృద్ధిపై ప్రసంగం లేదని స్పష్టం చేశారు. మహానాడులో టీడీపీ శ్రేణులు తిరుగుబాటు ఎగురవేస్తున్నారని, టీడీపీ పతనానికి అంతకంటే ఏం ఉదాహరణ కావాలని పేర్కొన్నారు. ప్రజల జీవితంలో వెలుగులు నింపిన పార్టీ వైసీపీ అని కొనియాడారు. కార్యాలయాల్లో మా నాయకుని ఫోటో తీయించినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని, మా నాయకుడి ఫోటో రాష్ట్ర ప్రజల హృదయాల్లో ఉందని గర్వంగా చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలోకి చేపట్టిన వెంటనే గ్రామ గ్రామాన సచివాలయాలు, విలేజ్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదని ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చి విద్యార్థులను ఆదుకున్నారన్నారు. అమ్మ ఒడి పేరుతో స్కూలుకెళ్లే విద్యార్థులకు అమ్మ ఒడి పథకం కింద ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు తల్లి అకౌంట్లో జమ చేశారన్నారు. అంతేకాకుండా ఆరోగ్య శ్రీలో అనేక వ్యాధులను చేరుస్తూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించే దిశగా కృషి చేశారని, ఉద్దానంలో కిడ్నీ బాధితుల కోసం కిడ్నీ రీసెర్చ్ సెంటర్లు, దాదాపు 700 కోట్లు నిధులు వెచ్చించి ప్రతి గ్రామంలో మంచినీరు అందించి కిడ్నీ బాధితులకు అండగా నిలిచారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా స్కూళ్లను అత్యధిక సౌకర్యాలతో తీర్చిదిద్ది తెలుగు, ఇంగ్లీష్ మీడియం బోధించే విధంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా.. అభివృద్ధి, సంక్షేమం శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేస్తున్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అని చెప్పి ఇప్పటికీ ఆ ఊసే లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసిపి రాష్ట్ర నాయకులు మీసాల రంగన్న మాట్లాడుతూ.. వైయస్సార్ జిల్లాలో టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తుంది మహానాడు లేక మాయనాడ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పేరుతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం గడుపుతున్నారన్నారు. హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే వారిపై దాడులు అక్రమ కేసులు బనయిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని రెడ్ బుక్ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటువంటి పాలన కొంతమందించేందుకు ఇప్పటికే ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం వైసిపి మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ.. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారాన్ని చేజెక్కించుకున్న కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరిస్తుందన్నారు. ప్రతి ఏడాది ఒక్కో మహిళలకు రూ.18వేలు రూపాయలు ఇస్తానని, 45 ఏళ్లకే బీసీలకు పింఛన్ పథకం అమలు చేస్తామని, మహిళలకు రాష్ట్రంలో ఎక్కడైనా తిరిగి వచ్చేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో ప్రతి తల్లికి.. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున వేస్తామని చెప్పి అధికారాన్ని చేపట్టారు. కూటలు ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిగడుస్తున్నప్పటికీ కూడా ఏ ఒక్క హామీని కూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అలాగే ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఇచ్చిన తర్వాత దళితులపై అనేక అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని, దళితులంటే చులకనగా చూస్తున్నారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొన్ని సభలలో ఎస్సి ఎమ్మెల్యేలను సభ పైకి పిలవకుండా అగౌరవపరిచారన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ గా మారిందని.. ఇద్దరు సిఐలు దళిత యువకుల్ని, మైనార్టీ యువకుడ్ని నడిరోడ్డుపై థర్డ్ డిగ్రీ వారిపై ప్రయోగిస్తూ వీడియోలు తీసి ఆనందపడ్డారన్నారు. రాష్ట్రంలో దళిత ద్రోహిగా చంద్రబాబు నాయుడు నిలిచిపోతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ, పార్టీ ఎస్టీ సెల్ నాయకులు రాజు నాయక్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తాడిమర్రి నరేంద్ర, వైసీపీ జిల్లా సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ హేమకిరణ్, వైసీపీ జిల్లా యువజన సెక్రెటరీ హీదయ్ తుల్లా, వైసీపీ బీసీ సెల్ యువజన విభాగం కార్యదర్శి బాలాజీ, రూపేష్, ఓబుల్ పతి, దాదు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ గర్భిణీ స్త్రీలను స్కాన్ సెంటర్లకు పంపవద్దు

**డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి**



అనంతపురం, (**కదిలించే వార్త) మే 29:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం స్కాన్ సెంటర్ డాక్టర్స్ లేదా నిర్వహకులు గర్భిణీ స్త్రీలు తమ స్కాన్ సెంటర్లకు వచ్చినప్పుడు ఎవరి రెఫర్తో స్కాన్ కొరకు వచ్చి ఉన్నారు ,ఆ డాక్టర్ యొక్క రిఫరల్ స్లిప్స్ స్కాన్ సెంటర్ వారు తమ దగ్గర ఉంచుకోవాలని వాటిని తనిఖీ అధికారులు వచ్చినప్పుడు చూపించాలన్నారు ముఖ్యంగా ఆర్.ఎం.పి చికిత్స కేంద్రాలను నిర్వహించువారు గర్భిణీ స్త్రీలను స్కాన్ల కొరకు పంపినప్పుడు అలాంటి వారికి స్కాన్ నిర్వహించకూడదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి దేవి ఒక ప్రకటనలో తెలియజేశారు ,పి సి పి యన్ డి టి చట్టాన్ని ధిక్కరించిన యెడల పిసిపిఎన్డిటి చట్టము 1994 ప్రకారం స్కాన్ నిర్వాహకులను శిక్షించడం జరుగుతుందని తెలిపారు, గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం ప్రభుత్వ వైద్య సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని ప్రభుత్వపరంగా గర్భిణీగా నమోదు చేసుకున్నప్పటి నుండి నిరంతరంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియపరిచారు ,ముఖ్యంగా మాతృ మరణాలు ,శిశు మరణాలను అరికట్టవలసిన బాధ్యత గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బందికి ఉన్నదని అందరూ సమిష్టిగా గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మాతృ మరణాలు శిశు మరణాలు నిర్మూలించడం కోసం అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ పరంగావాక్సిన్ లతో పాటు రెండుసార్లు స్కానింగ్ నిర్వహించడం జరుగుతుందని ఈ స్కానింగ్ ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీ కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం కోసం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు గర్భిణీ స్త్రీలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లోనూ ఏరియా ఆసుపత్రిలోనూ సర్వజన ఆసుపత్రిలోనూ అవసరాన్ని బట్టి వైద్య సేవలు నిష్ణాతులైన డాక్టర్లు అందిస్తారని తెలియజేశారు .కావున గర్భిణీ స్త్రీలు తమ యొక్క ఆరోగ్యం మరియు కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలిపారు ,గర్భిణీ స్త్రీలకు ఆర్ఎంపి వైద్యులు స్కాన్ సెంటర్లకు రిఫర్ చేసినా ,తెలిసి తెలియని వైద్యం చేసిన కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆడ మగ తెలుసుకోవడానికి వారికి సహకరించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకో బడుతుందని స్కాన్ సెంటర్ల వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్టివారికి మూడు సం రాలు జైలు శిక్ష మరియు 50,000 రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు ,అన్ని స్కానింగ్ సెంటర్ లపై వైద్య ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు నిఘా ఉంచడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు అలాగే జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ డాక్టర్స్ అయినా లేదా ఆర్ఎంపీలైన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ను అతిక్రమించిన ఎడల కఠిన చర్యలు ఉంటావని హెచ్చరించారు. ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులైన గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 08554 228234 కు ఫిర్యాదు చేయాలని డి యం హెచ్ ఓ కోరారు.

# అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, (కదిలించే వార్త) మే 29: అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్ మరియు అహుడ వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో కోఆపరేటివ్ సొసైటి వారి స్థలం, కోర్టు రోడ్ లో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ స్థలం మరియు గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జిని ఆనుకొని ఉన్న 7 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలమును మరియు కోర్టు రోడ్డు మొదటిలోని ఎన్హెచ్-42 బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కడపలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుంది

మహానాడుకు వచ్చిన జన స్పందన అలానే ఉంది

మహానాడు బహిరంగసభ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్

నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ శక్తి ఏంటో చూపించామన్న దగ్గుపాటి





కడప,(కదిలించే వార్త) మే 29: వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జగన్ రెడ్డి తన ఇలాకాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు జరిగిన బహిరంగ సభకు ఆయన అనంతపురం నియోజకవర్గం నుంచి భారీ వాహన ర్యాలీతో, వేలాదిమంది కార్యకర్తలతో కలిసి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడప జిల్లాలో మహానాడు జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తొలిసారి జరిగిందన్నారు. మహానాడు కడపలో నిర్వహించాలన్న రోజు నుంచి మొత్తం నారా లోకేష్ ముందుండి నడిపించారన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు చూశాయన్నారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో 7సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని.. ఈసారి 10కి 10గెలవడమే కాకుండా రాయలసీమలో 54స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర వాటికి గురించి ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు. ఇటు నారా లోకేష్ ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ ని సన్మానించిన జెసి కుటుంబం







కడప, (కదిలించే వార్త) మే 29: కడప మహానాడు 3 వ రోజు సభా వేదికపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి మూమెంటోని బహుకరించారు.

# ప్రధాన మురుగు కాలువల్లో పూడికలు






అనంతపురం,(కదిలించే వార్త) మే 29:వర్షాకాలం సమీపిస్తుండటంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాలతో నేడు 42వ డివిజన్ పరిధిలోని పెట్రోల్ బంక్-44 సర్వీస్ రోడ్డులోని మేజర్ డ్రైయిన్స్ లో డీసిల్టేషన్ (ప్రధాన మురుగు కాలువల్లో పూడికలు తీయుట) చర్యలను చేపట్టిన అనంత కార్పొరేషన్ సిబ్బంది. జేసీబీల సాయంతో దాదాపు మూడున్నర సంవత్సరాలకు పైగా పేరుకు పోయిన పూడికలను తొలగిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది. 42వ డివిజన్ స్థానిక టిడిపి నాయకుడు సంగా పవన్ కుమార్ ఈ సందర్భంగా,.. 42వ డివిజన్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని పూడిక తీయించే పనులు చేపట్టారని స్థానిక ప్రజలు, వ్యాపారస్థులు, ఆటోమొబైల్ గ్యారేజ్ యజమానులు, దుకాణదారులు వివరించారు. ఎమ్మెల్యే దార్శనికతకు స్థానిక ప్రజలు, దుకాణదారులు, గ్యారేజ్ యజమానులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకి ప్రమోషన్లలో అన్యాయం చేస్తే సహించబోము

స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ విషయంలో డీఈఓ కి మెమొరాండం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ



అనంతపురం, (కదిలించే వార్త) మే 29: జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ల కు పోస్టింగులు ప్రమోషన్లు రిజర్వేషన్ పాటించాలని అడక్వసి అమలుపరచాలని డీఈఓ ని కోరడం జరిగింది. మా విజ్ఞప్తిని మన్నించి కౌన్సిలింగ్ను మధ్యాహ్నంకు మూడు గంటలకు వాయిదా వేయడం జరిగింది. అన్ని రకాల పోస్టు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కి విజ్ఞప్తి చేయడం జరిగింది. జీవో నెంబర్ 77ను సక్రమంగా అమలుపరచాలని దళిత గిరిజన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రమోషన్లు 24 మందికి ఇవ్వాలని. అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, రాష్ట్ర అధ్యక్షులు జీవీ ఉజ్వల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, జై భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆకులేడు ఓబులేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు శివ యాలేరు, శివశంకర వరప్రసాద్, గంగాధర ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి

-: ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలి

-: వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) మే 29: యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికాలను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి యోగాంధ్రపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, అడ్మిన్ సెక్రటరీలు, ఉపాధి హామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపడుతున్న యోగాంధ్ర క్యాంపెయిన్ లో రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. యోగాంధ్ర ఇంటింటి సర్వే చేయడం, ప్రజలు అందరూ యోగా చేసేలా అవగాహన కల్పించడం చేయాలన్నారు. జిల్లాలో 24 లక్షల మంది ప్రజలు ఉండగా, ఇప్పటివరకు 6 లక్షల వరకు ఇంటింటి సర్వే చేయడం జరిగిందని, అయితే యోగా రిజిస్ట్రేషన్స్ తక్కువ ఉన్నాయని, మరిన్ని చేపట్టాలన్నారు. యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. యోగాంధ్ర సర్వేని కొనసాగించాలని, ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలని, ఇంటింటి సర్వేలోనే ఎక్కువ రిజిస్ట్రేషన్స్ చేపట్టాలన్నారు. అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. మండల వారీగా వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. జూన్ 21వ తేదీన యోగాడేని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుక్రవారం గ్రామస్థాయిలో ట్రైలర్లకు శిక్షణ నిర్వహించాలన్నారు. యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్స్, వెరిఫికేషన్ కూడా చేపట్టాలన్నారు. ఉపాధి కూలీలను కూడా రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాని ముందంజలో నిలపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, జిఎస్డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, హెూమియో డాక్టర్ లాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కోసం విత్తనాలు, ఎరువులను సిద్ధంగా ఉంచాలి

రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని 100 శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

ఆకస్మిక తనిఖీలు ఉంటాయి.. అధికారులు జాగ్రత్తగా పని చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




అనంతపురం,(కదిలించే వార్త) మే 29: ఖరీఫ్ - 2025 సీజన్ కోసం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖరీఫ్ సన్నద్ధతపై జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం అవసరమైన విత్తనాల కేటాయింపును మండలాల వారీగా చేపట్టాలన్నారు. ఆయా మండలాలకు సరిపడే విత్తనం అందుబాటులో ఉంచాలని, తక్కువ విత్తనం వస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుసెనగను కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సక్రమంగా పంపిణీ జరగాలన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎరువులను పంపిణీ చేయాలని, పంపిణీ అయ్యాక తక్కువ వస్తే మరో దఫా అడగాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని 100 శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మార్క్ఫెడ్ డీఎంని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లిస్తే ఎలాంటి దుర్వినియోగం జరగదన్నారు. విత్తన శుద్ధిని వేగవంతం చేయాలని, విత్తన శుద్ధి కేంద్రాలపై సూపర్ విజన్ పెట్టాలని ఆదేశించారు. విత్తన పంపిణీపై రోజు మానిటర్ చేయాలన్నారు. అన్నిచోట్ల విత్తనాలను సిద్ధంగా ఉంచేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. తాను ఎవరికీ తెలియకుండా గ్రౌండ్ రియాలిటీ కోసం తనిఖీలకు వస్తున్నామని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏం ఆదేశాలు వచ్చాయి దానిని సక్రమంగా అమలు చేయాలని, ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో జరుగుతోందా తనిఖీ చేసేందుకు తాము వెళుతున్నామన్నారు. తాను వ్యవసాయ కార్యాలయాలకు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు వారు బాగా పని చేస్తే 25 శాతం పని చేసినట్లని, కిందిస్థాయి అధికారులి, సిబ్బందితో కూడా పని చేయించాలన్నారు. మండల అధికారులు గ్రామస్థాయి అధికారులు ఎలా పనిచేస్తున్నారో చూడాలన్నారు. సైలెంట్ గా వచ్చి రియాలిటీ చెక్ చేస్తామని, మరుసటి రోజు దానికి సరిపడా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు వచ్చిన చోటికి వెళ్తామన్నారు. అధికారులు నిబంధనలు ఫాలో కావాలని, ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను చక్కగా పరిష్కారం చేయాలని చెప్పామని, క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయాలన్నారు. బాగా చేసిన అధికారులను సన్మానం చేస్తామని, ప్రశంసలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్







అనంతపురం, (కదిలించే వార్త) మే 29: రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని, ఖరీఫ్ లో వేసుకున్న పంటలలో సాంకేతికత ఎలా వాడాలి, దాని నుంచి మంచి ఫలితాలు ఎలా తీసుకోవచ్చు, ఎరువులు సమతుల్యంగా వాడడం, రైతుకు కావాల్సిన యాంత్రికరణ సమాచారం, తదితర అంశాలపై ఈ కార్యక్రమం కింద రైతులతో శాస్త్రవేత్తలు నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో 700 జిల్లాలలో 2,000 కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యం, నూతన సాంకేతికత మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం, రైతుల అభిప్రాయాలు మరియు ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ కోసం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం జూన్ 1వవారం వరకు ఉంటుందని, రోజుకు రెండు గ్రామాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రైమరీ సెక్టార్ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, ఏపీ సీడ్స్, తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పరిధిలో కొద్దిరోజుల కిందట ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు వర్షం ముందస్తుగానే పడిందని, మళ్లీ మధ్యలో అంతరం ఇచ్చి జూన్ 1 వారం నుంచి వర్షం వస్తుందని, సకాలంలో వర్షం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. పోయినసారి 40 శాతం ఎక్కువ పడిందని, ఈసారి 40 శాతం వరకు ఇప్పటికే ఎక్కువ ఉందని, వర్షం ఎక్కువగా రావడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వర్షాధారం కింద పంటలు సాగు చేయడం వల్ల పంటలను నష్టపోవడం జరుగుతుందని, రైతుల వినూత్నంగా ఆలోచించి పంటల సాగు చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వెళ్లి ఖరీఫ్ 2025 పంటల సాగులో రైతులు పాటించవలసిన మెలకువలు తెలియజేయడం జరుగుతుందని, రైతులు దీనిని గమనించాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, కాల్ సెంటర్ కు కాల్ చేస్తే సమస్య తెలియజేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వికసిత కృషి సంకల్ప అభియాన్, కిసాన్ సారథి పాంప్లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి, ప్రకృతి వ్యవసాయం డిపిఎంలు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను, ఉపయోగాలను వివరించారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ ఎస్ఎన్.మహేశ్వరి, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న, శాస్త్రవేత్త డా.శశికళ, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, వెటర్నరీ ఏడీ రత్నకుమార్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ, ఎడిఎలు, ఏఓలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పసుపు పండుగకు కదిలిన దగ్గుపాటి సైన్యం

మహానాడులో మహా జన ప్రభంజనం..

ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంత నుంచి భారీ కాన్వాయితో

బయలుదేరిన ఎమ్మెల్యే దగ్గుపాటి

కార్యకర్తల వాహనానికి స్వయంగా

రథసారథిగా మారిన ఎమ్మెల్యే

బస్సు నడుపుతూ మహానాడుకు పయనం

మహానాడుతో వైసీపీ పునాదులు కూడా

కదిలాయన్న..ఎమ్మెల్యే దగ్గుపాటి









అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 29: కడప వేదికగా నేడు జరుగుతున్న బహిరంగ సభలో.. ఒక మహా ప్రభంజనం కనిపించిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహానాడు చివరి రోజు బహిరంగసభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి ఆయన భారీ కాన్వాయ్ తో వెళ్లారు. నగరంలోని శివకోటి ఆలయం వద్ద వందలాది బస్సులు, ఇతర వాహనాల్లో కార్యకర్తలు మహానాడుకు పయనమయ్యారు. ఈ కాన్వాయిని ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యకర్తలు ప్రయాణిస్తున్న బస్సుకు రథసారథిగా మారారు. బస్సు నడుపుతూ మహానాడుకు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి మహానాడు కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో ఈ మహానాడు జరుగుతోందన్నారు. కోటి సభ్యత్వాలతో పార్టీ ఎంత బలంగా ఉందో ఆయన దేశంలో అందరికీ చాటి చెప్పారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూడా 45 రోజుల్లో 75 వేల పైచిలుకు సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు. కడపలో 5లక్షల మందికి తగ్గకుండా ఈరోజు బహిరంగ సభ హాజరయ్యారన్నారు. మార్గమధ్యలో కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన సౌకర్యం, ఇతర వాటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కచ్చితంగా ఈ మహానాడుతో వైసిపి పునాదులు కూడా కదులుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




పుట్టపర్తి,(కదిలించే వార్త) మే 29: పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి అని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అమలు యూనిట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, హిందూపురం ఆసుపత్రి డి సి హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి కోవాలని అటువంటి నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. ఈ పథకం వలన కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి ఆరోగ్య ప్రయోజనాలు మరియు వైద్య సంరక్షణను నిర్ధారించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తోంది. ఇది మరింత ఉత్పాదక శ్రామిక శక్తికి, 'విక్షిత్ భారత్' దిశగా పనిచేయడానికి దారితీస్తుంది. హిందూపూర్ పట్టణంలో బాలాజీ ఆసుపత్రి, స్పందన ఆస్పత్రి, రాఘవేంద్ర, తేజ ఆసుపత్రుల పీఎంజేవై సేవలపై, సమీక్షించారు, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుందా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## హిందీ ప్రచారసభ హైదరాబాద్ జాతీయ స్థాయిలో నిర్వహించబడే 90వ వార్షికోత్సవ కార్యక్రమమునకు అతిథులుగా హాజరు కావాలని మంత్రులను పొన్నం ప్రభాకర్, శ్రీధర్బాబు ఆహ్వానించిన హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి



హైదరాబాద్, (కదిలించే వార్త) మే 29: హిందీ ప్రచారసభ హైదరాబాద్ స్థాపించబడి 90 సంవత్సరములైన సందర్భంగా జూన్ 10, 2025లో జాతీయ స్థాయిలో నిర్వహించదలచిన 90వ వార్షికోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని రవాణా, బి.సి. వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐ.టి. పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ని హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లితో కూడిన ప్రతినిధుల బృందం వేరు వేరుగా భేటీ అయి విన్నవించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మంత్రులతో మాట్లాడుచూ హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన విభిన్న కార్యక్రమములలో స్వతంత్ర భారత ప్రథమ రాష్ట్రపతి డాㄱ బాబు రాజేంద్ర ప్రసాద్, పూర్వ రాష్ట్రపతులు జ్ఞాని జైల్సింగ్, శంకర్ దయాల్ శర్మ, ఉప రాష్ట్రపతులు బి.డి.జిత్తి, పూర్వ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, లోక్సభ స్పీకర్ హుకుమ్సింగ్, హెరీమంత్రి ఎస్.బి.చౌహాన్, సుష్మా స్వరాజ్తో పాటు అనేక గవర్నర్లు, కేంద్ర మంత్రులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినదని కావున మంత్రులు 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో అతిథులుగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ ప్రతినిధులతో మంత్రులు మాట్లాడుచూ కార్యక్రమమునకు హాజరు కావడానికి సానుకూలంగా స్పందిస్తూ హిందీ భాషేతర ప్రాంతాలలో హిందీ భాషాభివృద్ధినకు విశేష కృషి చేస్తూ 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందీ ప్రచారసభ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ప్రతినిధుల బృందం మంత్రులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో హిందీ ప్రచారసభ హైదరాబాద్ స్పెషల్ ఆఫీసర్ శృతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు కె.రామచందర్, సెక్రటరీ ఏ.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.



# హలో.. నేను మీ జిల్లా కలెక్టర్ మాట్లాడుతున్నా..

అనంతపురం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి యాదృచ్ఛికంగా పిజిఆర్ఎస్ అర్జీదారునికి ఫోన్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్..

మీ సమస్య పరిష్కారమైందా అంటూ అర్జీదారుడితో ఆరా..


గ్రామ వీఆర్వో, తహసిల్దార్లతో వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్

పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుని.. నివేదిక పంపించాలని తహసీల్దార్ కి జిల్లా కలెక్టర్ ఆదేశం

సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన వీఆర్వోకు షోకాజ్ నోటీస్ జారీ..

పామిడి మండల తహసిల్దార్ కి కాషన్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అదేశం





అనంతపురం, (కదిలించే వార్త) మే 29: అనంతపురం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలు, వాటి పరిష్కారంపై వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదృచ్ఛికంగా (ర్యాండం) ఓ పిజిఆర్ఎస్ అర్జీదారుడికి జిల్లా కలెక్టర్ ఫోన్ చేశారు. పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన ఓ అర్జీదారుడు ఈ ఏడాది మార్చి 7వ తేదీన పిజిఆర్ఎస్ లో తాను అప్పాజీపేట సర్వే నంబర్ 178/ బిలో ఉన్న ఏడెకరాల పొలంలో తాటిచెట్లు నాటుకొని జీవనం సాగిస్తున్నామని, వాటిని వేరొకరు ఆక్రమించుకున్నారని అర్జీ అందించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ర్యాండంగా సదరు అర్జీదారుడికి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను జిల్లా కలెక్టర్ అని, మీ భూమి ఎవరు లాక్కున్నారు, వారి పేరు, సర్వేనెంబర్, మీకు భూమి ఎలా వచ్చింది? తాటిచెట్లు వేసిన వారు ఎవరు, ఎన్ని సంవత్సరా నుంచి మీరు సాగులో ఉన్నారు, మీ భూమికి సంబంధించి పట్టా ఉందా, అంటూ అన్ని వివరాలు అర్జీదారుడితో ఆరా తీశారు. అర్జీదారుని ఫోన్ లోనే ఉంచి వీఆర్వో జ్యోతితో జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. మీకు సమస్య గురించి అవగాహన ఉందా, ఏం చర్యలు తీసుకున్నారు అని అడగగా.. సంబంధిత భూమి వాగు, వంకలో ఉందని తెలుపగా, ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం అర్జీదారుడికి చేయడానికి, ఇతరులు చేయడానికి కూడా హక్కు లేదు, ఇంకొకరిని ఎలా చేయనిచ్చారని జిల్లా కలెక్టర్ విఆర్ఓని ప్రశ్నించారు. వారిని అలాగే ఉంచి, వెంటనే పామిడి తహసీల్దార్ తో జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడుతూ అర్జీదారుడు అర్జీ ఇచ్చిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారు, భూమిలో పంట ఎందుకు వేయనిచ్చారు, మీరు ఎందుకు పంట వేసేందుకు వదిలారు, అంటూ వివరాలు ఆరా తీశారు. చట్టం ప్రకారం చేయాల్సిన పనిని చేయాలని తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పొలంలో ఎవరు ఉండడానికి వీలు లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### అధికారులపై చర్యలు :

- ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనందుకు అప్పాజీపేట విఆర్వో జ్యోతి కి సోకాజ్ నోటీస్ జారీ చేయాలని పీజీఆర్ఎస్ తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పామిడి మండల తహసిల్దార్ కి కాషన్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి 22 రోజుల లోపల సంబంధిత భూమిలో ఉన్న ఇద్దరు కూడా భూమిలో ఉండడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

# మహిళా మణులకు అగ్రతాంబూలమిస్తున్న అధిష్టానం

- పోరాట పటిమ గల యువతుల వైపు పచ్చజెండా
- విద్యావంతులకు పెద్దపీట
- తెలుగుదేశంలో మహిళల జోష్





అనంతపురం, **కదిలించే వార్త, మే 29** : తెలుగుదేశం పార్టీ మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇస్తోంది. పార్టీలో మహిళా నాయకులకు కీలక పదవులు ఇవ్వడం ద్వారా వారి నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోంది. మహిళలు రాజకీయ నిర్ణయాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని బలంగా నమ్ముతోంది తెలుగుదేశం.దానికి నిదర్శనం 2024 ఎన్నికల సందర్భంగా తెలుగు దేశం జాతీయ యువ నేత నారా లోకేష్ యొక్క సఫలీకృతమైన అత్యధిక యువ ఎమ్మెల్యేల గెలుపేనని పేర్కొనవచ్చు. యువతకు అందులోనూ కొత్త వారికి ఎమ్మెల్యే స్థానాలు కేటాయించి రాష్ట్రంలో రాజకీయ పార్టీల రికార్డు బద్దలు కొట్టేలా అత్యధిక ఎమ్మెల్యే స్థానాలతో విజయకేతనం ఎగురవేశారు.దాని ఫలితమే నేడు గ్రామ గ్రామాన మహిళలకు చేరువై రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు కృషి చేస్తోంది తెలుగు దేశం. మహిళలు రాజకీయ నిర్ణయాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో మార్పుకు దోహదమవుతుందని,తెలుగుదేశం పార్టీ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా వారి సాధికారతను పెంపొందిస్తోంది. తెలుగుదేశం పార్టీలో మహిళా నాయకులు కీలక పాత్ర పోషించే దిశగా,వారు పార్టీ విధానాలు మరియు కార్యక్రమాల రూపకల్పనలో చురుకుగా పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిసింది. తెలుగు మహిళలను శక్తివంతం చేయడం: నాయకత్వానికి ఒక నూతన యుగం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ మహిళా సాధికారతను ప్రోత్సహించడంలో మరియు యువతులకు సమగ్రత మరియు పోరాట స్ఫూర్తితో అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

### తెలుగు మహిళల్లో కొత్త ఉత్సాహం



ఆంధ్రప్రదేశ్ అంతటా మహిళా శక్తిని వ్యాప్తి చేయడమే పార్టీ లక్ష్యం, మరియు రాజకీయ ప్రవేశానికి పచ్చజెండా ఊపినట్లు కనిపిస్తోంది.

### మహిళా కమిటీలు: నాయకత్వానికి ఒక వేదిక

తెలుగు దేశం పార్టీ తన మహిళా కమిటీలను ప్రజా ప్రతినిధుల సిఫార్సులతో కరువు పీడిత జిల్లాలోని అనంతకు మార్చాలని యోచిస్తోంది. ఈ చర్య పార్టీని అట్టడుగు స్థాయి నుండి బలోపేతం చేయడం మరియు సమగ్రత మరియు పోరాట స్ఫూర్తిగల మహిళా నాయకులను కనుగొని,వారికే పగ్గాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే పార్టీకి మొదటి నుంచి విశేష సేవలందిస్తూ,వారి జెండా, అజెండా మొత్తం తెలుగుదేశమై పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన చరిత వైపు దృష్టి సారిస్తున్నట్లుగా సమాచారం.మంచితనం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం,విద్యావంతురాలు కావడం చరిత ఎన్నికకు సులభతరమవుతుందనడంలో అతిశయోక్తి లేదు.అయితే ఆమెకు అధిష్టానం రాష్ట్ర బాధ్యతలిస్తుందా, జిల్లాకు పరిమితం చేస్తుందా లేదా నగర పదవితో సరిపెడుతుందా అనేది స్పష్టంగా తెలియాల్సి ఉంది.ఏదేమైనా సరే ప్రస్తుతం అనంతనగరంలో వాడీవేడిగా రాజకీయ ఎత్తులు జరుగుతున్న తరుణంలో చరిత పేరు ప్రముఖంగా వినబడడం విశేషం.యువనేత లోకేష్ పరిశీలనలో చరితతో పాటు తేజస్విని, స్వరూప,వడ్డే భవాని, విజయశ్రీ,స్వప్న, వసుంధర, సుజాతమ్మ, గౌసియా, రాములమ్మ, కవిత తదితర తెలుగు మహిళల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే చరిత తెలుగు దేశం పార్టీ కోసం పనిచేస్తున్న విద్యావంతురాలిగా మరియు పార్టీ విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న తెలుగు మహిళగా కమిటీలో ఆమెకు పెద్ద స్థానం ఇవ్వాలని చాలా మంది టిడిపి నాయకులు భావిస్తున్నారని విశ్వశనీయ సమాచారం.



### కొత్త తరం నాయకులు

నాయకత్వ పాత్రలు పోషించడానికి అభిరుచి మరియు పోరాట స్ఫూర్తి ఉన్న యువతుల కోసం తెలుగుదేశం పార్టీ వెతుకుతోంది. పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ మహిళా సాధికారతను ప్రోత్సహించడంలో మరియు యువతులకు అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రజా ప్రతినిధుల ఆశీస్సులతో కమిటీలో ఏ తెలుగు మహిళలకు స్థానం లభిస్తుందో వేచి చూడాల్సి ఉంది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710